Reg. No. 1118. విడిపత్రిక అణ్ణా.

"స్టార్ రంగూన్ డైమండ్సు"
ఇతర జైమెంట్సకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్.
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

ఆంధ్రపత్రిక

31964
Founder : K. NAGESWARA RAO
VOL 31. ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 10-5-1944 No 34

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

మహాత్మునితో ఇంటర్వ్యూలు

రెండువారాలవరకూ లేకుంటే మంచిది

ఆగంతుకులపై గాంధిజీ వైద్యుల ఆంక్ష

పూనా, మే 8: "గాంధిజి గత రాత్రి సుఖంగా గడిపినారు. నేడు మౌనంరోజు గనుక వారికి ఎక్కువ విశ్రాంతి తీసుకొనుటకు అవకాశము కలిగినది. గాంధిజీకి పూర్తి విశ్రాంతి అత్యంతావశ్యకము. ఆగంతుకులు వారి విశ్రాంతికి భంగము కలిగింపరాదు. వారిని చూచుట గాని, వారితో సంప్రదించుట గాని మరొకపక్షము రోజులవరకు అందరు మానుకొనిన మంచిది. ఎవరినైన గాంధిజీ కలుసుకొన దలచిన పక్షములో ఒకరోజు ముందుగ వారికి తెలియచేయబడును." అని గాంధిజీ ఆరోగ్యం గూర్చి నేడు వెలువడిన ప్రకటన తెల్పుచున్నది.

ఇంటర్వ్యూలపై ఆంక్ష

వైద్యుల సలహా ననుసరించి మరొక పక్షమువరకు 'ఇంటర్ వ్యూలు' నిలుపుదల చేయబడినవి. గాంధిజీ చూడాలని కోరినవారికి మాత్రము అవకాశ మివ్వబడును. ఆగంతుకుల సంఖ్య విపరీతముగ పెరగుటవలన ఇట్టి నిర్బంధమును అమలుజరుపవలసి వచ్చినది. బొంబయినుంచి నేటి మధ్యాహ్నము ఇచ్చట కరుదెంచిన డాక్టర్ గిల్డర్ గారు గాంధిజీని పరీక్షించి, తిరిగి బొంబాయికి వెళ్లినారు. మిత్రులతో వారాలోచించి గాంధిజీ ఉండుటకు జుహులో ఒక అనువగు నివాసమును నిర్ణయింతురు. బహుశః ఈ 10 వ తేదీవరగాని లేక, ఏర్పాట్లు ఎప్పుడు పూర్తి అయిన అప్పుడుగాని గాంధిజీని బొంబయికి తీసుకొని వెళ్లవచ్చును.

పర్ణకుటిలో ప్రార్థన

గాంధిజీ ప్రార్థనలు జరుపునప్పుడు నేడు వచ్చినంతగ ఆగంతుకులు ఇదివరలో వచ్చియుండలేదు. ఈ సమూహము వీడిపోవుట కొకగంట కాలము పట్టినది. పర్ణకుటి ఆవరణమున ఎప్పుడు జనసమూహములు రూపుదాల్చు డాగాలేదు. ఎప్పుడ కాస్త సందు దొరికిన అప్పుడల్లా ప్రజలు ఇటుకొని గాంధిజీ ప్రార్థన దృశ్యమును తిలకించుచుండిరి. ప్రజాసమూహములు గాంధిజీకి స్వాగతమొసంగిరి. చెలుపలి వరండామీదకు గాంధిజీ రాగానే ప్రజలు జరుపుచైరి.

కాంగ్రెస్ కార్యవర్గాన్ని కలుసుకొన గాంధిమహాత్మునకు అవకాశము

రాజప్రతినిధి వైఖరిగూర్చి ఢిల్లీవర్గాల అభిప్రాయం

త్వరలో గాంధిజీ వేవెల్ ప్రభువును కలుసుకొనవచ్చు



'మాకుగూడా వుంటే'

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, మే 8: త్వరలోనే గాంధిజీ-వేవెల్ ప్రభువు సమావేశము జరుగవచ్చును. అని ఇక్కడ రాజకీయపరిశీలకులు అభిప్రాయ పడుచున్నారు. సహజంగా మహాత్ముడు ఇక కాంగ్రెస్ కార్యవర్గసభ్యుల విడుదలను కోరవలయును. ఇందుకు ఆగస్టుతీర్మానమును ఉపసంహరించుకొనవలయును. లేదా కార్యవర్గంచే పునరాలోచింపబడుననియైనా ప్రకటింపవలయును. గాంధిజీ ఈ రెండవ మార్గమునే అనుసరించుననియు, అందుకు కార్యవర్గసభ్యులతో ఆలోచించుట కవకాశమిమ్మని రాజప్రతినిధిని కోరుననియు ఇచట గట్టిగా నమ్ముచున్నారు.

గాంధి-వేవెల్ సమావేశము ఒకరి నొకరు అర్థం చేసుకోడానికి, అవసరమైన విశ్వాసాన్ని కలుగచేయడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని రాజకీయజ్ఞులు తలంచుచున్నారు. ఆగస్టు తీర్మానం ఉపసంహరణ గురించి కార్యవర్గ సభ్యులతో సంప్రదింపవలసి యున్నదని గాంధిజి కోరిన, కార్యవర్గ సభ్యులను కలుసుకోడానికి గాంధిజికి ప్రభుత్వ మవకాశము తప్పకుండా ఇస్తుంది.

యుద్ధంలో విజయాన్ని సాధించడమే ఇప్పటికి తన ప్రథమ కర్తవ్యంగా రాజప్రతినిధి భావించుచున్నారు. అందుచేత గృహాంగణమున యెలాంటి సంక్షోభాన్నీ వేవెల్ ప్రభువు సహింపడు. దానిని బలహీనపరచుట కంతకుముందే అంగీకరింపడు. అయితే ఇందుకు అనుగుణంగా, కాంగ్రెస్ తన నిర్ణయముల పునరాలోచింపదలచుకొన్న పక్షంలో కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను కలుసుకోడానికి గాంధిజీకి అన్ని అవకాశములనూ రాజప్రతినిధి యిస్తారు.

గాంధిజీని బేషరతుగా విడుదలచేయమని ప్రభుత్వమును వొత్తిడిచేసిన నిష్పక్ష నాయకుల బాధ్యత కూడా ఇప్పుడు, గాంధీజీ విడుదలగుటతో, హెచ్చుగ నున్నదని రాజకీయవ్యాఖ్యాతలు అంటున్నారు. ప్రతిష్టంభనా పరిష్కారానికి వీరు ఎక్కువగ కృషిచేయాలని కూడా ఢిల్లీ వర్గాల వాదన.

ప్రజాసముదాయాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఇతరంగా అనేకము లున్నాయి. ఆహారసమస్య, అధిక ధరల సమస్య, మున్నగువాటిని పరిష్కరించి, సామాన్య మానవుని జీవిత ప్రమాణమును వృద్ధి చేయడానికి కాంగ్రెసు తన అపార పలుకుబడి, ప్రాపకం, అధికారమును వినియోగించవచ్చు. సౌమనస్యంతో ఈ సమస్యలు సులభముగ పరిష్కారముకాగలవని ఇచ్చట విశ్వసించుచున్నారు. ఇట్టి సామరస్యం ఏర్పడడానికి గాంధి - వైస్రాయి సమావేశం అత్యవసరం అని ఢిల్లీ రాజకీయ వర్గాలు ప్రకటించుచున్నవి.

అమెరికూడా మారినాడా?

గాంధీజీ ఆరోగ్యం గురించి ఆందోళన

ఇండియామంత్రివైఖరి మార్పు ప్రతిష్టంభనా పరిష్కారానికి దారితీస్తుందా?

లండన్, మే 6: పార్లమెంటుసభ్యులు చాలామంది పట్నాలో లేరు. అల్లాంటి సమయంలో మహాత్ముడు విడుదల అయ్యాడన్న వార్తవచ్చింది అందుకల్ల దీనికి రావలసినంత ప్రచారమూ రాలేదు. రాజకీయవర్గాలలో అంతగా వ్యాఖ్యానాలు వినిపించటంలేదు. అయినా భారత ప్రతిష్టంభన స్థితిలో ఒక పెద్ద మార్పు వచ్చిందనే భావం బయటి సర్వత్రా గోచరిస్తోంది. బేషరతుగా గాంధీగారిని వదలిపెట్టడంలో ప్రతిష్టంభన నివారించటానికిగూడా ప్రయత్నాలు జరుగగలవనే అర్థం చూచాయగ తెలుస్తోంది. అయితే తరచు ఈ మాటలు చెవిసోకుతూన్నా ఇవి నిజమైనవని రూఢి అవటానికి గట్టిబుజువు ఏమీ కనిపించటంలేదు. బేషరతుగ వదలిపెట్టడంలోనే ఏదోవుందని కొందరు ఆశపడుతున్నారు. ఆయన కోలుకున్నాక తిరిగి నిర్బంధంలో వుంచరనేందుకు అది ఆధారమనీ, అధికారుల మనస్సుమారిందనేందుకిది సూచనమనీ కొందరు అంటున్నారు.

అమెరికా మారాడా?

హూరేస్ అలెగ్జాండరు, ఆగాఖాహారి సన్నిహిత కన్య నిన్న అమెరికామారి, గాంధీజీ ఆరోగ్య సందర్భంలో బేషరతుగా యెంత గట్టిగా పడుతోందో నచ్చ జెప్పారనీ, విడుదల చెయ్యవలసిందని హితోక్తులు చెప్పారని తెలుస్తోంది. బహిరంగ సభల్లో అమెరికా చూపించే కౌశ్యంగాని, కనుపరచే మొండిపేడంగాని మెరుగులో కనిపించలేదట. పైగా ప్రజలెంత గాభరాపడుతున్నారో తనూ అంతే ఆందోళన పడుతున్నాననీ, పరిస్థితులు యెంత తీవ్రంగా వున్నాయో తనకూ బోధపడుతూనే వున్నాయనీ, కారుణ్యం పుట్టిపడేట్లు, ఆయన్ని ఎరగనివాళ్లకు ఆశ్చర్యం గలిగేట్టు మాట్లాడాడట. ఇందిరా నెహ్రూ సుస్థిరంగా వున్నపుడు తాను అమెరికా మానినప్పుడు యెంత సహాయం చెయ్యాలనే ఆత్రం, ఇచ్ఛ చూపించాడో, అంత ఆత్రం, అంతశ్రద్ధగూడా అమెరికైఖరిలో గోదరించిందని హూరేస్ కన్య నాతో చెప్పింది. మహాత్ముని విడుదలకు కృతజ్ఞతాభివందనాలను తెలుపుతూ భవిష్యత్తు విషయమై మంచి ఆశా రేఖలతో తాను అమెరికా దగ్గరనుంచి బయటకు వచ్చానని చెప్పింది.

హృదయకోశంలో ఉబ్బు కనిపిస్తున్నది

అయినా, ఉల్లాసంగానే వున్నాడు

గాంధీగారి దేహస్థితి: ఎక్సరే పరీక్షా ఫలితము

ఆగాఖాన్ భవనానికి మహాత్ముని ప్రయాణం!

పూనా, మే 9: నేడు ఉదయం పెందలకడనే మహాత్ముడు ఆగాఖాన్ భవనానికి వెళ్లి, కస్తూరీబాయి, మహాదేవ దేశాయిగార్లను దహనంచేసిన చోట పూజా పుష్పాంజలి అర్పించి వచ్చెను.

గాంధీగారి దేహస్థితి: నేటి ప్రకటన

పూనా, మే 9: గాంధీగారి ఆరోగ్య స్థితిని సరించి డాక్టరు సుశీలానాయరు నేడు ప్రకటించిన ప్రకటన ఇది: "గాంధీ గారు నిన్న పగలంతా ఇంచుమించు సంపూర్ణ విశ్రాంతి అనుభవించారు. కాని, రాత్రి మట్టుకు బాగా ఉక్కబోస్తూ వుండినందువల్ల గాఢనిద్ర పోలేకపోయినారు. తరచు తరచు నిద్రాభంగం కలుగుతూనేవచ్చింది. బలహీనతా, అలసటా అట్లాగేఉన్నవి. ఆగంతుకులు నిన్నటి మా ప్రకటనకు సహకారం చూపినందువల్ల గాంధిగారికి కోరినంత విశ్రాంతి లభించింది".

హృదయకోశంలో ఉబ్బు కనిపిస్తున్నది

పూనా, మే 8: గాంధీజీని ఈ వేళ ఒక స్థానిక వైద్య చికిత్సాశాలకు తీసుకొనివెళ్లినారు. అక్కడ ఎక్సరేఫోటోకూడా తీయబడినది. ఆ ఫోటోవల్ల గాంధీగారి హృదయకోశములో కొంచెము ఉబ్బుఉన్నట్లును, రక్తనాళములు స్తంభించి ఉన్నట్లును తెలియవచ్చినది.

ఎక్సరేచికిత్సాప్రవీణుడైన డా. కోయాజీగారు జాగ్రత్తకంగానూ, మానసికంగానూ కూడా సంపూర్ణవిశ్రాంతి తీసుకొమ్మనీ, పూనాలోనే ఉండిపోవడానికి ఆయనకు ఓపికా, శక్తిలేకుండాగనుక ఉంటే పునరారోగ్య సంపాదనకోసం ఏదైనా ఒక సముద్రతీర ప్రదేశానికి వెళ్లి ఉండమనీ గాంధీజీకి సలహా ఇచ్చినారు. గాంధీగారు బహుశా బొంబయికి 12 మైళ్ల దూరంలో ఉన్న జూహూపు వెళ్లవచ్చు. జూహూ సముద్రతీరంలో ఉన్న ఒక సుప్రసిద్ధ ఆరోగ్యశాలయను. 1924 లో గాంధీగారికి కడుపునొప్పి సంభవించి, ఆపరేషను జరుగినప్పుడు ఆపరేషను అనంతరము గాంధీగారు ఈ జూహూ ఆరోగ్యశాలయందే పునరారోగ్యం గడించుకొనుచున్నది.

దేవుడు మేలుచేసి రాత్రంతా చల్లని గాలి వీచినందువల్లా, అప్పుడప్పుడు తెరవి తెరవిగా చిరుజల్లు పడుతుండినందువల్లా గాంధీగారు ఆదివారం రాత్రి హాయిగా నిద్రించి, చక్కని విశ్రాంతి పొందగలిగినారు. ఈ రోజు ఉదయం ఆయన చాలా ఉల్లాసంగా, ఆరోగ్య సూచకకళతో కనబడినారు.

ఆగాఖాను మందిరానికి వెళ్లి, కస్తూరీబాయి మహాదేవదేశాయిగార్ల సమాధులపై పూజాంజలులు చల్లిరమ్మని గాంధీగారు తన మనుమడైన కనూగాంధినీ, డాక్టరు సుశీలానాయరుగారినీ 'ఆగాఖాను మందిరానికి పంపించినారు. శ్రీమతి సరోజినీ నాయుడుగారు డా॥ సుశీలానాయరు వెంట తోడ్గి ఒకసారి ఆగాఖాను మందిరానికివెళ్లి, కస్తూరీబాయి, మహాదేవదేశాయిగార్లకు నతగౌరవ ప్రపత్తులను భక్తిపూర్వకంగా చెల్లించివచ్చింది. ఈ బృందంతో కలిసి శ్రీమతి ఫిరోజ్ గాంధీ (ఇందిరా నెహ్రూ) కూడా వెళ్లింది.

ఆగాఖాను మందిరములోని తనభార్యా మిత్రుల సమాధులచుట్టూ గాంధీగారు రాళ్లతో చిన్నపాటి అడ్డగోడలు కట్టిపెట్టి వచ్చినారు. పెగి పెద్దపై ఆ సమా

2 పేజీ చూడుడు

"తొమ్మిదో తేది"

సూరత్, మే 9: గాంధీజీ అరెస్టు జరిగి నప్పటి నంచీ ప్రతి నెలా తొమ్మిదో తేదీన ఈ వూళ్లో కొట్లుమూసేస్తూవుండే వాళ్ళు. ఈ నెల 9 వ తేదీన హిందువుల దుకాణాలు చాలా తెరచి వుంచటం మొదటిసారి.

అతి బలహీనంగావున్నారు

గాంధీజీ స్థితిపై విజయలక్ష్మి పండిట్ ప్రకటన

ఇంత బలహీనంగావున్నా సహజసుందరమైన చిరునవ్వు మానలేదు

పూనా, మే 8: యునైటెడ్ ప్రెస్సు వార్తాసంస్థ పంపిన వివరాలిచ్చి:—

"గాంధీజీ నిజంగా చాలా బలహీనంగానే ఉన్నారు. గడచిన 21 మాసాలు గానూ ఆయన ఆరోగ్యవిషయంలో జరిగిన సంఘటనలు, ఆయన 75 ఏండ్ల పండు వయస్సు గనుక బాగా యోచిస్తే మన మంతకంటే మరొక విధంగా ఆయన ఉండగలడని యెలా అనుకొంటాము? కాని, ఆయన యెప్పటిలాగానే బహు ఉల్లాసంగానే ఉంటున్నారు." అని విజయలక్ష్మీ పండిట్ మా ప్రతినిధితో చెప్పింది "ఒక్క రోజు ఏదైనా కాస్త ఇబ్బందిపడ్డా మనము తట్టుకోలేముకదా, పండు వృద్ధాప్యంలో, అనేక క్లిష్ట సంఘటనలలో ఉన్న గాంధీగారు ఈ మాత్రం బలహీనంగా ఉన్నారంటే ఆశ్చర్య మేమున్నది? కాని, ఇంత బలహీనంగా ఉన్నాకూడా ఆయన సహజసుందరమైన చిరునవ్వూ, ఉల్లాస విలాసాలూ మానలేదు. అని కూడా ఆయమ చెప్పింది.

గాంధీగారు గనుక ఒకవేళ డాక్టర్ ఆచేరాపురం జూహూకి వెళ్లదలచితే ఆయనతోపాటు తాను కూడా అక్కడికి వెళ్లి ఒక నెల రోజుల పాటు ఆయన పరిచర్య చేస్తానని, అటు పిమ్మట అక్కడనుంచి పూనాలోకి వెళ్లి, అఖిల భారత మహిళామహోత్సవవారు తలపెట్టిన నివారణ కార్యక్రమంలో పాల్గొంటాననీ కూడా ఆయమ చెప్పుడింది.

ఎక్సరేపరీక్షా నివేదికను ఆమూలాగ్రంగా పరిశీలించిన మిమ్మట ఆ నివేదిక సారాంశాన్ని పత్రికలకు తెలియపరుస్తామని డా॥ గిల్డరుగారు పత్రికా ప్రతినిధులతో అన్నారు "ప్రత్యేకగా ఇప్పుడుచెప్పవలసిం దేమీలేదు." అన్న డాక్టరు సుశీలానాయరు సంక్షిప్తోక్తులను బట్టి నిన్నటి రక్తపుపోటు హెచ్చుతగ్గుల పరిస్థితి కాస్త శాంతించిందని అనిపిస్తున్నది.

ఎక్సరేఫోటో తీసేటప్పుడు ఆ ఎక్సరే తెరముందర గాంధీగారు సదనిమిషాలు పాటు నిలుచుకొనే ఉన్నారట. కళ్ళజోడు పెట్టుకోమని డాక్టర్లు ఎంతచెప్పినా వినలేదట. వైద్యశాల గదిలో కారు ఆగ్రహించి గాంధీగారు అవతరించేటప్పుడే డాక్టరు కోయాజీగారు ఒక కుర్చీ కాయవద్దకు తెప్పించి, గాంధీగారి వెనుకలో కూర్చోమనీ, దానిమీద వారిని ఎక్సరేగదికి తీసుకొనిపోతామనీ ఎంతెంతో చెప్పిరట. కాని, ఆయన మాటలన్నా వినిపించుకోకుండానే, ఆయన అలా మాట్లాడుతూవుండగానే, అని పూర్తి అయేసరికే గాంధీగారు సరాసరి వెళ్లి ఎక్సరేగదికి చేరుకొన్నారట.

త్వరలోనే గాంధీగారు పూనావదలి వెళ్లతారనీ, బొంబాయి అయిట్టు సక్కప్రదేశమో ఏదో ఒక దానికి వెళ్లి కొన్నాళ్ల పాటు విశ్రాంతి తీసుకోబోతున్నారని జ్యోతిలాలుగారు పత్రికాప్రతినిధులకు తెలిపినారు.

మామూలు కార్యక్రమానికి దిగడానికి గాంధీగారికి ఇంకొకొన్నివారాలు పట్టవచ్చు. కాబట్టి, ఇకనేమీ ప్రమాదం లేదని డాక్టరు గట్టిగా చెప్పేవరకూ ప్రస్తుత పరిస్థితినిగురించి ఆయన అభిప్రాయాలుగాని, భవిష్యత్కార్యక్రమాన్ని గురించిన ఆయన పథకాలుగాని ఇప్పుడే మాత్రమూ తెలియనానికి వీలులేదు.

భారతసమస్య నేడు సైనిక సమస్య

ఢిల్లీసభలో జాతీయ ముస్లిముల ప్రకటన

న్యూఢిల్లీ, మే 8: సంయుక్తరాష్ట్రాల మాజీ మంత్రి హుసేన్ మహమ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ మజీద్ ఖ్వాజా (సింధు), బాన్ మహమ్మదు (కలకత్తా), ఎస్. ఎ. జ్రెల్వీ, డాక్టరు పాకర్ అన్సారి మున్నగు 50 మంది జాతీయ ముస్లింనాయకులూ, భారతదేశం అన్నిమూలలనుంచి వచ్చిన ప్రతినిధులూ ఇక్కడ సమావేశమై రెండురోజులుగ దేశ లోని పరిస్థితులను చర్చించారు. మత పరిష్కారానికి యుక్తమైన మార్గాలన్నిటినీ అన్వేషించి తక్కించిచూస్తున్నారు.

పత్రికా ప్రతినిధుల సభలో జ్రెల్వీ, ఇబ్రహీంగారలు తమ అభిప్రాయాలను ఇట్లా చెప్పారు: మా అభిప్రాయాలేమో ఇప్పుడు స్పష్టంగా చెయ్యం. మతపరిష్కారానికి ఒకవిధానాన్ని తయారుచేసి ప్రజలలో ప్రచారానికని దాన్ని పంపుతాము. ముస్లింలకు భారతదేశమందలి ముస్లిం లందరికి ప్రాతినిధ్య సంస్థయని అంగీకరించుట అయినా కాంగ్రెసు తీసుకున్న సౌమనస్య మేర్పడుటయే తక్కిన దంతయు. భారతదేశం ఏకఖండమని అంగీకరిస్తూ ఒక ఫెడరల్ రాజ్యాంగవిధానం అవసరమని అంగీకరిస్తున్నామని పరిపాలనల నిర్ణయానికి, ప్రతిరాష్ట్రానికి స్వయంప్రతిపత్తి అధికారము లుండాలి. మైనారిటీ కులాలవారి భయాన్ని తొలగించటానికి ఇదియం అవశ్యమూ ఆచరణీయమైనదియున్నది. యుద్ధరంగానికి సంబంధించిన వ్యవహారాలు తప్ప, జాతీయప్రభుత్వ ప్రతినిధులకు పూర్తి అధికారాలను బ్రిటిషు ప్రభుత్వం వారు ఇవ్వవలెను.

ఢిల్లీలో జాతీయ ముస్లిం నాయకుల పిలుపు

భారత జాతీయ ప్రభుత్వ స్థాపన రాజకీయం మాత్రమే కాక, ఇప్పుడు సైనిక సమస్య అయిందని అందుచేత బ్రిటిషు ప్రభుత్వం వెంటనే ఢిల్లీలో సర్వజాతుల సభలో తీర్మానించాలని పాకిస్తాను వాదానికి తాము విరోధులమని జ్రెల్వీ, ఇబ్రహీం మొదలగువారు, అన్సారీగారలు ప్రకటించిరి.

కాంగ్రెస్ నాయకులందర్ని బేషరతుగా వదలాలి

లేకుంటే గాంధి విడుదల అర్థవిహీనము

భారతస్వాతంత్ర్యము నంగీకరింపజేయుట కేర్పడిన అంతర్జాతీయ సంస్థ విజ్ఞప్తి

లండను, మే 8: భారతస్వాతంత్ర్యము నంగీకరింపజేయుటకు స్థాపింపబడిన అంతర్జాతీయసంస్థకార్యవర్గమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

మానవకారుణ్యభావముతో గాంధిగారిని విడుదలచేసినందుకు అందరు ఆనందభరితులగుదురు. కాని భారతరాజకీయ సమస్యాపరిష్కారమునకై కాంగ్రెసు నాయకులనందరిని మరతులేమియు లేకుండ విడుదలచేయనియెడల రాజకీయముగా గాంధిగారి విడుదల అర్థవిహీనము మాత్రమే గాక, నిష్ప్రయోజనము గూడ నగును. ఫాసిస్టు నియంతృత్వముపై గావించుచున్న ఈ పోరాటములో మిత్రదేశములవారికి భారతప్రజల స్వచ్ఛంద సహకారము అవసరము ఎల్లప్పుడు నున్నదను కారణమున గాంధిగారిని విడుదల చేయరాదు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో భారతప్రజల సహకారము అత్యవసరమని బ్రిటను, అమెరికా, రష్యాలు అంగీకరించుటచేత ఆయనను విడుదల చేయవలసియున్నది. భారతదేశముతో రాజీపడగోరువారు భారతజనసామాన్యములో కాంగ్రెసునకు గలపలుకుబడిని ప్రతిష్ఠను అంగీకరింపక తప్పదు భారతదేశస్థితిగతులు సరిగినవారికిని, ఇట్లు చేయవలెనని నిరంతరముగా కోరుచున్నవారికిని స్పష్టముగా తెలిసియేయున్నది.

గాంధిగారి విడుదల కాంగ్రెసును పూర్తిగా అంగీకరించుటకు అంకురార్పణమైన యెడలను, భారతస్వాతంత్ర్యమునకు ఉపక్రమణిక యైనయెడలను అది చాల ఆశాజనక మనియు, రాజనీతిజ్ఞానముతో కూడుకొన్నదనియు తలని మేమెంతయు సంతసించెదము. భారతస్వాతంత్ర్యమురకు దారిచూపు రాజకీయచర్య కైకొనబడినప్పుడే గాంధిగారివలెనే భారతదేశమునకును, మిత్రదేశముల ఉద్యమమునకును ప్రయోజనకరము కాగలదు

తుంగభద్ర ప్రాజెక్టు సంప్రదింపులు

ఊటకమండలం, మే 8: తుంగభద్ర నీటిపంపకం సంగతి చర్చించడానికి నేడు మైసూర్, మద్రాస్ ప్రభుత్వ ప్రతినిధు లిక్కడ సమావేశమైనారు గవర్నర్ అజ్యయిజర్ శ్రీ కోటి రామమూర్తిగారు మద్రాస్ ప్రతినిధి. దివాన్ వ్యాపతి మాధవరావుగారు మైసూరు ప్రతినిధి. ఉభయులను అంగీకారం కాగల సమాధానం కుదిరేటందుకు, చర్చలు ఇంకొన్నాళ్లు సాగుతవని తెలుస్తున్నది

ఎమెరీని చర్చిల్ ఇంతకాలంగా ఎందుకు డిస్మిస్ చేయలేదు?

గాంధీజీ విడుదలపై 'డెయిలీహెరాల్డు' వ్యాఖ్య

లండను, మే 9: గాంధీజీ విడుదల కాంగ్రెసుతో పునః సంప్రదింపులకు ప్రాతిపదిక కావలెనని సూచిస్తూ, ఇంతవరకు ఎమెరీ అవలంబించిన వైఖరిని 'డెయిలీ హెరాల్డు' ఈ విధంగా ఖండిస్తున్నది

"ఈసమస్యాత్రం కవలక, మహా గాంధీర్యంగా వుంటూ, తన ఈ నవనవజిని సమర్థించుకునే నిమిత్తం ఎమెరీ ఎన్నివేల మాటలు మాట్లాడుతుండే! ఇప్పు డదంతా కాదని, తప్పక తప్పుగా అతడు వర్తించగలడా? ఎన్నో పర్యాయాలు చర్చిల్ తన మంత్రి మండలిలో మార్పులు చేసినప్పటికి ఎమెరీని డిస్మిస్ చేయడమేమో, లేక ఇండియా మంత్రిపదవినుండి అతనిని తొలగించడమో జరగలేదంటే, చర్చిల్ కూడా ఇండియా మంత్రి జాదానీన్యాన్ని అమోదించాడన్నమాటేగదా! అందుచేత భారతదేశపరిస్థితిలో గొప్పమార్పు కలిగించే పనిని దేనినైనా ప్రభుత్వం చేస్తుందనుకోడం కేవలం అడియాసకాబోలనిపిస్తున్నది"

'సెన్సార్‌షిప్' నిబంధనలవల్ల ఎటూ నిర్ణయింపలేము

వాషింగటను, మే 8: బ్రిటిషు సెన్సార్‌షిప్ చాలా కట్టుదిట్టంగా ఉన్నందువల్ల ఇండియాలో ఏమి జరుగుతూవున్నదీ తెలియదు. అంచేత గాంధి విడుదల ప్రాధాన్యాన్ని, భావాన్ని సరిగ్గా గ్రహింప వీలుగాదు. ఆయన ఆరోగ్యంగురించి వైద్యుల అభిప్రాయం నిజమైతే, ప్రస్తుతంలో ఆయన ఏమీ చేయగలస్థితిలో లేదని చెప్పవచ్చు. బ్రిటికైనా, మరణించినా కాంగ్రెసు పక్షమునకు ఇంకా ఆయనే చిహ్నం. గాంధిజీ ముందు ఏమి చేస్తారో చెప్పలేము. యుద్ధానంతరంవరకూ బ్రిటిషు అధికారం, దేశీయ అశాంతి అలానే వుంటుం దనిపిస్తున్నది. అని ఈవినింగ్ స్టార్ పత్రిక గాంధిజీ విడుదలను గురించి వ్యాఖ్యానం చేసింది. రాయిటర్.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవిమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు1/12/- సం॥ర ఫలితం నెలలవారీ రు 2.
పండిత సేమాని సోమేశం శర్మ, కాకినాడ.

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు
రు. 10,000 అంతకు పైబడిన
మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.
3 నెలలకు సం॥ నకు 2%
4 ,, ,, 2¼%
అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.
ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

మూత్రవ్యాధి
ఒకరోగి నిజమైన కథ
"అయ్యా, నేను డాక్టరును చూచిన రెండేండ్ల క్రితం వరకు చాలకాలం అమితబాధపడ్డాను. దాహం, కాళ్లతీపు, అలసట, నిస్సత్తువ యివి నాలక్షణాలు. ఒక డాక్టరు యిచ్చిన యిన్సులైన్ మందువల్ల ప్రయోజనం లేకపోయింది. డయామెలిన్ గురించి న్యూజిలాండ్ రేడియోలో విని వెంటనే ఆ మందు తెప్పించాను.
మొదటివారం గడచిన తరువాత కొంచెం గుణం కనబడ్డది. డయామెలిన్‌వల్ల యిపుడు మంచి ఆరోగ్యం చేకూరింది. ప్రతిరోజు చేస్తూన్న మూత్రపరీక్షలో చక్కెర జాడే కనబడటం లేదు."(సం.) ఎఫ్. మిచెల్.
రోజూ మాకు యిటువంటివి అనేక జాబులు వస్తున్నవి. ఒకబుడ్డి వాడిచూడండి. దాని మహత్తుకు ఆశ్చర్యపోతారు. ప్రతి పెద్దమందుల దుకాణంలోను కెమిస్టువద్దను దొరుకుతుంది. బుడ్డి వెల రు 5/-లు. లేదా దిగువ అడ్రెసుకు వ్రాసి వి. పి. పి. గా తెప్పించుకోండి. పోస్టేజి ఉచితము.
DIAMELIN, P. B. No. 55, Delhi.
(పూర్తి వివరాలు పంపుతాము)
సోల్ ఏజంట్లు:
అప్పా అండ్ కో.,
చైనాబజారు, మద్రాసు.

మీబిడ్డ జబ్బుగానుండి అవస్థపడుచున్నయెడల బి. సి. పి. డబ్లియు.
గ్రైప్ మిక్శ్చర్

దివ్యంగా పనిచేయును.
అజీర్ణము, పిత్తము, బంకవిరేచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు వగయిరా లన్నిటిని కుదుర్చును.
BENGAL CHEMICAL.
Calcutta :: Bombay.
ఏజంట్లు: ఎన్. దేశాయి గౌండర్ & కో,
41, బందరు వీధి, మద్రాసు.

Want Blossom-White Teeth ?
Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.

DENTOXYL TOOTH PASTE
SOLD AT ALL CHEMISTS
THE DENTOXYL CO., Sadar, KARACHI.

పో. బా. 3116 పో. బా. 1212
బొంబాయి. మద్రాసు.
ట్యూబు 1-కి రు 1/- వంతున అన్నిస్టోర్లలోదొరకును.

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ బ॥ ద్వితీయ
1944 సం॥ మే 10 బుధవారం
బు॥ ద్వి ప 1-21 జ్యేష్ఠ తె 6-35 వర్జ్యం ప 12-11 మ 1-47 కు.
బ॥ తృతీయ మే 11 గురువారం
బు॥ తృ ప 12 32 మూల తె 6 13 వర్జ్యం తె 4-38 మ 6-12 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ బ॥ ద్వితీయ
బుధవారము

యుద్ధం—పరిశ్రమలు

నిత్యజీవితమునకు అవసరమగు సరకులు సమృద్ధిగ లభింపక ఈ దేశమున ప్రజలు అల్లాడుచున్నారు. ప్రజలీ విషయమై ఏమిచెప్పుకొనినను, ప్రస్తుత యుద్ధపరిస్థితులయందు, ప్రజాశ్రేయస్సంతయు సంగ్రామ నిర్వహణమునకు వినియోగింపవలసి యున్నదనియు, అందుచే ప్రజావశ్యకతలు వెనుకబట్టక తప్పదనియు దెలుపుట అధికారులకు పరిపాటియై పోయినది. జపానుపై సంగ్రామభారమున చాలభాగమును ఆస్ట్రేలియా కెనడా, దక్షిణాఫ్రికా దేశములు వహించుచున్నవి. ఇతరదేశములతో పోల్చినయెడల, ఆస్ట్రేలియా యొక్క యుద్ధకృషి అల్పమని చెప్పుటకు వీలులేదు. అయినను, ఆ దేశములందలి ప్రభుత్వములు, ప్రజాజీవితమున కవసరమగు నిత్యవస్తువుల ఉత్పత్తిని ఏమాత్రమును ఉపేక్షింపలేదు. అమెరికాదేశము తన ప్రజలకు గావలసిన సరకుల సమృద్ధిగ నుత్పత్తి చేసుకొనుటయెగాక, విదేశముల మార్కెటులకైవశ మొనర్చుకొనుటకు గూడ విశేషముగ నుత్పత్తి చేయుచున్నది. అట్టిచో, ఒక్క భారతదేశమున మాత్రము యుద్ధకృషి సామాన్య పరిశ్రమల అభివృద్ధికేల ప్రతిబంధకము గావలెనో విచిత్రముగ నున్నది.

ఈ సందర్భమున కొత్త పెట్టుబడులకును, నూతన పారిశ్రామిక వ్యవస్థల స్థాపనకును భారత ప్రభుత్వమువారు విధించిన విధి నిషేధములు దేశీయ పారిశ్రామికాభివృద్ధి కెటుల ప్రతిబంధకముగ నున్నవో ఇదివరకు విమర్శించియుటిమి. సంగ్రామ పరిస్థితులచే, నేడు విదేశపుపోటీలు తగ్గి, దేశీయ పరిశ్రమల నెలకొల్పుకొని పెంపొందించుకొనుట కమూల్య మగు అవకాశ మేర్పడినది. దేశమునందిపుడు వ్యాప్తియందున్న సొమ్మును పరిశ్రమల కొరకై పెట్టుబడి చేయుట కవకాశ మొసగి ప్రోత్సహించియున్నయెడల ఇన్ఫ్లేషను సమస్య చాలవరకు తీరిపోవుటయె గాక ఉత్పత్తి అధికమై ప్రజలకు వస్తువులు సరసమగు ధరలకు లభించుచుండెడివి. దేశీయసంపద అధికమయ్యెడిది. కాని అధికారుల అనుమతి లేనిది కొత్త పారిశ్రామిక వ్యవస్థల నెలకొల్పరాదను నిషేధములవలన నీ యవకాశము లన్నియు భగ్నమొనర్పబడెను.

పెట్టుబడుల నిబంధనలకు ప్రభుత్వమువారి రిటీవల గావించిన సవరణలు పైకి కొంత అనుకూలముగ గనుపించవచ్చును. కాని ఇంచుక పరిశీలించినచో, ఈ సవరణలు, యుద్ధకాలముననే గాక, సంగ్రామానంతరము కొన్ని వత్సరముల వరకును, దేశీయ పరిశ్రమాభివృద్ధి నేవిధముగ విరుగగొట్టి పడవేసి యుంచునో, స్పష్టముగ వెల్లడించిరి. ఈ కొత్త నిబంధనలవలన, పరిశ్రమలలో పెట్టుబడి చేయుటకు ప్రజలకిపుడు అవకాశము లభించినను, ఆ పెట్టుబడి నందిన పారిశ్రామిక సంస్థలా మొత్తములనుపయోగించుకొని వెంటనే తమ పరిశ్రమల నభివృద్ధి పరచుకొనుటకు వీలులేదు. అందుకు సంగ్రామానంతరము వరకు వేచియుండవలెను. అటు పిమ్మట నైన నీ పరిశ్రమల కెట్టి సౌకర్యము లుండునో తెలియదు. విదేశీయ పారిశ్రామికులు మాత్రము, తమ తమ ప్రభుత్వములనుండి ఏవిధమగు నాటంకములు లేకుండ, స్వేచ్ఛగ కొత్త పరిశ్రమల నెలకొల్పనగు నవచ్చును. అందుచేసంగ్రామానంతరము కొత్తగ స్థాపింపబడు దేశీయ పరిశ్రమలు, విదేశీయ పోటీలకు నిలువగల్గుటదు స్సాధ్యము. సంశయాస్పద మగు నాపరిశ్రమల నమ్ముకొని ఎవరిపుడు తమ సొమ్మును పరిశ్రమలలో పెట్టుబడి చేసెదరు? కేవలము మృగతృష్ణ వంటి, ఈ సవరణలని ప్రయోజన మేమి?

అదిగాక, సంగ్రామానంతర పారిశ్రామిక పునర్నిర్మాణమును గురించి ప్రస్తుత అధికారవర్గ ప్రకటనలు ప్రజలలో ఏ విధమగు విశ్వాసమునుగల్గించుటలేదు. సంగ్రామానంతర మీ దేశమున విమాన ప్రయాణ సౌకర్యములకుగాను, ప్రత్యేక పునర్నిర్మాణ సంఘమువారు నిర్ణయించిన ప్రణాళికయే యిందుకు నిదర్శనము. ఆప్రణాళిక ప్రకారము, సంగ్రామానంతర మీ దేశము నందలి ప్రతి పెద్ద పట్టణమునకును విమాన ప్రయాణ సౌకర్యముల నేర్పరచెదరట. ప్రస్తుత మీ దేశమునను నున్న 111 విమానాశ్రయములను సివిల్ విమాన శాఖకు మార్చెదరు. ఇందుకుగాను రు 15 కోట్ల పెట్టుబడితో 10 సం॥ కార్యక్రమ ప్రణాళికను సిద్ధపరచిరి. కాని ఆ కార్యక్రమమున, విమానములు నీదేశమున నిర్మించు ప్రయత్న మెక్కడను లేదు. విమానములకు మరమ్మతు చేయుట, భాగములు విదేశముల నుండి దెప్పించి బిగించుటమాత్రమే వారు దలపెట్టిన పని. దీనినిబట్టి ఎన్ని వత్సరములైనను విమానములు విదేశముల నుండి కొనుచుండవలెనేగాని ఇచట తయారు చేయుట వారియుద్దేశముగాదని వేరుగ చెప్పనక్కరలేదు. ఇట్టి పునర్నిర్మాణ ప్రణాళికలు ప్రజలకు అధికారవర్గముయెడల విశ్వాసమునుగాని, దేశీయార్థిక భవిష్యత్తునందు ఆశల గాని ఎటుల కల్గింపగలవు!

భారతపరిశ్రమలు

ఫిలడెల్ఫియా, మే 8:

అఖిలభారత పారిశ్రామిక యజమానుల కార్యదర్శి డి. జి. ముల్‌హర్‌కర్ గారు అంతర్జాతీయ కార్మికసభలో మాట్లాడుచు బ్రిటిషు ప్రభుత్వ యుద్ధకాల ఆర్థికవిధానము భారత పరిశ్రామికాభివృద్ధికి తోడ్పడలేదనీ, ఈ సందర్భములో సభ డైరెక్టరు వర్ణన వాస్తవిక పరిస్థితులకు పోలికలేదని తెలిపిరి. రాయిటర్.

డా॥ జీవరాజ మెహతా

పూనా, మే 9:

అనారోగ్య కారణములచేత డా॥ జీవరాజ మెహతాగారిని 2 మాసముల పెరోలుమీద నేడుదయము వదలిరి. మహాత్మా గాంధీని చూచుటానికి విడుదలవగానే 'పర్ణకుటి' కి వెళ్లిరి. అ. ప్రె.

వర్కింగ్ కమిటి మెంబర్లను వదిలిపెట్టాలి

మదరాసు పౌరసభా తీర్మానాలు

మహాత్ముని విడుదలకై సంతోషం: ఆరోగ్యానికై ప్రార్థనలు

చెన్నపురి, మే 9:

మహాత్ముని విడుదలకు తమ మహానందాన్ని వెల్లడించటానికని మద్రాసు పౌరులు నిన్న సాయంత్రం గోఖలేహాలులో బహిరంగ సభ జరిపారు. మద్రాసు పౌరులు చాలమంది సభకువచ్చారు. మహాత్ముని విడుదలకు ఆనందాన్ని వెల్లడిస్తూనూ, వర్కింగ్ కమిటి మెంబర్లనుగూడా వదలిపెట్టవలసిందిగానూ తీర్మానం చేశారు. శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు, అధ్యక్షత వహించారు.

ప్రార్థనానంతరం అధ్యక్షులు మాట్లాడుతూ మహాత్ముని విడుదలవల్ల ప్రజలు అమిత సంతోష భరితులయ్యారనీ ఈమధ్య కాలంలో ఇల్లాంటి సంతోషవార్త కనీవినీ ఎరుగరనీ చెప్పారు. మహాత్మునికి నుస్త్రీగా వున్నదంటే మనమంతా ఎంతో ఆదుర్దాపడిపోయాం. ఇవాళ ప్రార్థనవేళ సభికుల మొహాలు చూస్తూవుంటే ఆయన ఆరోగ్యానికి ఎంత ఆతురులమైవుందీ, మన మెంత ప్రగాఢంగా భగవంతుణ్ణి ప్రార్థిస్తోందీ తెలుస్తోంది. ప్రార్థనవల్ల సాధించలేనిదంటూ లేదు. మన గాంధీజీతోబాటు కార్యసంఘ సభ్యులు కూడా విడుదలగావాలి. మా నాయకులను వదలిపెట్టండని ప్రజాఘోషిల్లుతోంది. శత్రువు గుమ్మంలో చొరబడ్డాడు. క్షామదేవత తాండవంచేస్తోంది. ఈ సమస్యలన్నీ పరిష్కారం చెయ్యటానికి మన నాయకులు మనకెంత నుండాలి.

తీర్మానం

మద్రాసు మహాజనసభ, మద్రాసు విద్యార్థిసంస్థ, మద్రాసు కార్మికమహాజనసభ కమ్యూనిస్టుపార్టీ వారి అధ్వర్యాన సమావేశమైన ఈ మహాసభవారు మహాత్ముని విడుదలకు సంతోషాన్ని తెలుపుతున్నారు. వారి ఆరోగ్యం శీఘ్రంగా కుదటబడాలనీ, ప్రస్తుత ప్రతిష్టంభన నంతమొందించి దేశదాస్యవిమోచనకు ప్రజలకు ఆయన మార్గంచూపించాలనీ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నారు. అనే తీర్మానాన్ని డా. సుబ్బరాయన్ గారు ప్రతిపాదించారు. బుద్ధుడు గతించిన దాది నేటిదాకా ఇట్టి మహాపురుషుణ్ణి భారతవర్షం కనియుండలేదనీ, ఒక్క భారతదేశానికే గాక యావత్ప్రపంచానికీ ఆయనే దారిచూపించవలసి యుందనీ, అట్టిమహాత్ముని చిరాయునిగ మాకిమ్మని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు.

శ్రీమతి రఘురాజభారతి టి. పి. గోపాల్, ఎం ఎస్. సుబ్రహ్మణ్యఅయ్యరు మున్నగు వారలు తీర్మానాన్ని బలపరుస్తూమాట్లాడాక అందరు నిలబడి యుండగా తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

వర్కింగ్ కమిటీ మెంబర్లను వదిలిపెట్టాలి

"మహాత్ముని విడుదల చేసినందుకు ఈ సభవారు అభినందిస్తున్నారు. అంతటితో ఆగక ఆయనను సలహా నిర్వహించటానికి, ప్రతిష్టంభనను అంతమొందించటానికి కాంగ్రెసు కార్యసంఘసభ్యులనుగూడా వదలిపెట్టాలని ప్రభుత్వంవారిని సభవారు కోరుచున్నారు.

అనే తీర్మానాన్ని కె. ఎస్. రామస్వామి శాస్త్రిగారు ప్రతిపాదించారు. జపానును ప్రభుత్వంవారు ఓడించదలచుసంటే ఈ తీర్మానాన్ని ఆమోదించకతప్పదని ప్రతిపాదకులు నొక్కి చెప్పారు.

ఒక్క అనారోగ్య కారణాన మహాత్ముణ్ణి వదలిపెట్టామని ప్రభుత్వంవారు చెప్పే మృదుమైన వాక్కుల కెవరూ మోసపోరనీ, బ్రిటిషువారు మంచి చాణక్యనీతిని ప్రదర్శించారనీ చెంగల్వరాయన్ గారన్నారు.

శ్రీ పి. రామమూర్తి, శ్రీ శ్రీనివాసరాఘవన్ గారలు మహాత్ముని విడుదల భారత భావి భాగ్య దశకు సూచన అని చెప్పారు.

శ్రీ సి. రాజగోపాలాచారి

ఇంత స్వల్పకార్యానికి వస్తు తెలియక గంతులువేసే అల్పసంతోషులు ఒక్క భారతీయులేనని శ్రీ సి. రాజగోపాలాచారిగారు చెప్పారు. మన ప్రజాహృదయాన్ని గుర్తించాలంటే యీచిన్న నిదర్శనం చాలు. నిజానికి ఒక్క భారతదేశమేగాదు. యావత్ప్రపంచమూగూడా సంతోషభరితమైంది. 1943 సం॥ లో మహాత్ముడు ప్రాయోపవేశానికి పూనుకొన్నపుడు ఆయన ఆరోగ్యానికై యెంతో ఆందోళన పడ్డాం. అంత జరిగినా ఆపదంతేనా చలించని ప్రభుత్వం ఇప్పుడు వదలిపెట్టిందంటే చాలా ఆశ్చర్యకరమైన విషయమే. గాంధీజీ త్వరలోనే ఆరోగ్యాన్ని బడయాలని మన మంతా ప్రార్థన చెయ్యాలి. మహాత్మునికి జీవచ్ఛవులిస్తులు మన మంతా ప్రవర్తించాలి. మీ మనోరథం ఏమో ఆయనకు చెప్పాలి. అప్పుడు మహాత్ముడు తప్పక మనకు దక్కుతాడు. అంతట రెండవ తీర్మానం ఓటుకుపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

కస్తూరిబాయి స్మారకనిధికి ప్రజలంతా విరివిగా విరాళాల నివ్వాలని అధ్యక్షులు గావించిన విన్నపంతో సభ ముగిసినది.

కమ్యూనిస్టుల విన్నపం

మహాత్ముని ఆరోగ్యానికై ప్రార్థనలు జరపటానికి మూశై గాంధిపార్కులో నిన్న సాయంత్రం కార్మికులసభ జరిపారు. ప్రార్థనానంతరం మహాత్ముని విడుదలకు సంతోషం తెలుపుచునూ, కార్యసంఘ సభ్యులను వదలిపెట్టవలెననీ పలువురు ఉపన్యసించిన మీదట సభ ముగిసింది.

ఎగ్మూరులో సభ

ఎగ్మూరు హిందీ ప్రేమిమండలి అధ్వర్యాన శనివారం సాయంత్రం ఎగ్మూరులో జరిగిన బహిరంగసభలో మహాత్ముని ఆరోగ్యానికై ప్రార్థనలు జరుపబడినవి. బీదలకు సంతర్పణ జరిగింది.

ఆంధ్ర విజ్ఞాన సమితి

మద్రాసు, మే 8: నిన్న శ్రీ గిడుగు సీతాపతిగారి యధ్యక్షతను సమితి భవనమున జరిగిన బహిరంగసభలో గాంధిజీని బేషరతుగ వదలినందుకు ఇండియా ప్రభుత్వమును అభినందించుచూ, మహాత్మునకు త్వరలోనే ఆరోగ్యస్థితి కలుగునట్లు భగవంతుని ప్రార్థించుచూ తీర్మానించిరి.

కేసరి పాఠశాలకు 50,000 రూ విరాళ మిచ్చిన డాక్టర్ కె. ఎన్. కేసరిగార్ని అభినందించుచూ మరో తీర్మానం గావింపబడెను.

ఆం. రా. హిందూమహాసభ

బెజవాడ, మే 8:

శ్రీ పట్రంగి కేశవరావుగారి అధ్యక్షతను జరిగిన అత్యావసరసమావేశంలో నిన్న సాయంత్రం గాంధీజీ విడుదలకు సంతోషాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు. గుంటూరుశాఖ ఎన్నికలను జరిపించడానికి సి. సుబ్రహ్మణ్యం, సి. హెచ్. సూర్యనారాయణగార్లకు అధికార మివ్వడమైనది. బెజవాడశాఖ ఎన్నికలు మే 28 వ తేదీన జరగవలెనని నిర్ణయించడమైనది. మే 25 లోగా సభ్యత్వపుచందాలతోటాలు రాష్ట్రకార్యాలయానికి చేరవలెనని కార్యదర్శి ప్రకటన.

మదనపల్లి

మే 7: నిన్నటి సాయంకాలము గాంధీ మైదానములో శ్రీయుత టి. యన్. రామకృష్ణారెడ్డి (ఎం. ఎల్. ఎ.)గారి అధ్యక్షతక్రింద మదనపల్లి కమ్యూనిస్టుపార్టీ వారి బహిరంగసభ జరిగింది. యం. విపాపన్నసుప్త, డి. సీతారామయ్యగారు, ఆర్. నరసింహారెడ్డి మొదలగువా రుపన్యసించుచు గాంధీజీకి సత్వరారోగ్యము గలుగవలయునని దేవుని ప్రార్థించిరి.

మదనపల్లి, మే 7: "ప్రస్తుత పరిస్థితులలో గాంధీజీ విడుదల భారతదేశానికి, ప్రపంచానికి క్షేమకరము. గాంధీజీకి సత్వరంగా ఆరోగ్యము కలుగుటబడాలని ప్రార్థిస్తున్నాము. కాంగ్రెస్ నాయకులను, రాజకీయ ఖయిదీలను ఎట్టి షరతులులేకనే విడుదల చేయాలని," కాంగ్రెస్, కిసాను సభ, కమ్యూనిస్టుపార్టి పత్రికా రచయితల సంఘము, ఆర్యవైశ్య యువజనసంఘము, విద్యార్థులు మొదలగు సంస్థల ప్రతినిధులు శ్రీయుత యం. వి. పాపన్నసుప్త గారి అధ్యక్షతక్రింద సభజరిపి ఏకగ్రీవముగా నామోదించిరి.

బెంగుళూరులో ప్రార్థనలు

బెంగుళూరు, మే 8: గాంధీజీ శీఘ్రంగా తిరిగి ఆరోగ్యాన్ని పొందుగాక యని ఇచటి ప్రధాన దేవాలయము లన్నింటియందునూ భగవత్ప్రార్థనలు చేయబడినవి. కాంటన్మెంట్ హరిజనసేవకసంఘం యాజమాన్యమున నిన్న సాయంత్రం జరిగిన గొప్ప బహిరంగసభలో భగవంతుడు గాంధీజీకి త్వరలో పూర్తి ఆరోగ్యాన్నొసగాక యని తీర్మానించిరి.

సరిహద్దు గాంధీ అబ్దుల్‌గఫూర్ ఖాన్ గారిని కూడా విడుదలచేయుమని కోరుతూ మరో తీర్మానం చేయబడింది.

'నందీహిల్స్'కు ఆహ్వానం

ఆరోగ్యాన్ని పొందుటకై మైసూరుకు 40 మైళ్ల దూరంలో వున్న నందీ పర్వతములకు రావలసిందిగా మైసూరు కాంగ్రెసు అధ్యక్షులు గాంధిజీని ఆహ్వానించెను.

భాష్యంగారి ప్రకటన

మైసూరు కాంగ్రెసు మాజీ అధ్యక్షులు గాంధిజీ విడుదల నూతన శకారంభము గానించునని ఆశించుచున్నామనియు, రాజప్రతినిధి ఇతర కాంగ్రెసు నాయకులను కూడా విడుదల చేసిన బాగుండు ననియు చెప్పిరి.

ముస్లిం నాయకుని సమ్మేళనం

"రాజకీయ పరిస్థితులబట్టి గాంధిజీ విడుదల అత్యంత ప్రధానమైంది. కారణం, ఈ విడుదల గాంధి-జిన్నాల మధ్య ఒక ఒప్పందానికి కుదురుటకు దారితీయవచ్చును." అని అఖిలభారత ముస్లిం లీగు కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రహమాన్‌గారు ప్రకటించుచున్నారు. గాంధిజీ విడుదల శీఘ్రమును ఇండియా నుంచి తరిమివేయుటలో బ్రిటనకు సహాయపడగలదని కూడా వీరు నమ్ముచున్నారు. అ. ప్రె.

వస్త్రవ్యాపారం-బ్లాక్‌మార్కెట్

రూపుమాపడానికి కంట్రోల్ చర్యలు

టెక్స్‌టైయిల్ కమిషనర్ ప్రయత్నం

బొంబయి, మే 8:

బట్టల వర్తకంలో బ్లాక్ మార్కెట్ (దొంగనిల్వలను) రూపుమాపడానికి టెక్‌స్టైయిల్ కమిషనరు గట్టిచర్య తీసుకుంటాడని తెలుస్తున్నది. ఇటీవల కొన్ని మిల్లులకు, కొందరు వ్యాపారులకు ఆయన అందజేసిన నోటీసులను బట్టిచూడగా, ఈ ధోరణి స్పష్టంగా కనుపిస్తున్నది. దక్షిణాన కంట్రోల్ ఆర్డర్లలో ఒక సవరణ జరిగింది. దానిప్రకారం 1940-41, 1942 సంవత్సరాలలో ఏయే వర్తకులకు ఎంతెంత అమ్మకం జరిగిందో, ఇప్పుడూ అంతే జరగవలెను. స్థానికప్రభుత్వంవారైనెస్సుపొందని ఏ వర్తకునికి బట్టల విక్రయం జరగరాదని కూడా శాసింపబడినది.

కోటాస్కీమ్ సక్రమంగా జరిగేటట్లు చూడవలెనని కూడా సవరణలో ఒక అంశం. రాష్ట్రీయప్రభుత్వాలు సంస్థానాలు ఏయే సంవత్సరం ఎంతెంత వస్త్రం దిగుమతి అయినదో లెక్కలు తయారుచేయవలెనని కోరబడినవి. బట్టలు మిల్లులలోనుండి నైనెస్సుపొందిన వర్తకులకు చేరేవరకు కమిషనర్ జాగ్రత్తగా పరిస్థితిని పరిశీలిస్తూవుంటాడు. ఆతర్వాత బట్టల సంపకం విషయంలో సక్రమ విధానాన్ని అవలంబించి, అందరికీ వస్త్రం అందుబాటులో వుండేటట్లు చేయడం రాష్ట్రీయ, సంస్థాన ప్రభుత్వాలవిధి. ఈ కార్యక్రమం సర్వత్రా సుగంగా జరిగి సంపూర్ణంగా ఫలప్రదం కావడానికి కొంత కాలం పడుతుంది. ఈలోగా మరొకవిధంగా కంట్రోల్ అమలు జరుగుతూ వుంటుంది.

అద్దకం వస్త్ర వ్యాపారులకు హెచ్చరిక

(చేతి) అద్దకంబట్టల వ్యాపారానికి, మరికొన్ని రకముల వస్త్ర విక్రయానికి ఖండితమైన కంట్రోల్ లేనందువల్ల కలుగుతూవుండే కొన్ని దుష్ఫలితములు కమిషనరుకు తెలియకపోలేదు. దేశీయ పరిశ్రమను ప్రోత్సహించవలెనన్నే ఉద్దేశంతో కంట్రోల్ నిబంధనలను ఖండితంగా అవ్యాపారంమీద విధించలేదు. అట్టిని వ్యాపారస్థులు అసలు కంట్రోలునే తప్పించి వర్తించినటయితే ఆ వ్యాపారాన్ని సైతం కంట్రోల్ చేస్తారు. ఇందు విషయమై త్వరలోనే కమిషనర్ గట్టిచర్య తీసుకుంటాడని అంటున్నారు.

'ధరనిర్ణయంలేని' వస్త్రం విడుదల

టెక్స్‌టైల్ కమిషనర్ కార్యాలయమునకు, లేకపోనీ, 'ధరనిర్ణయంకాని' బట్టలన్నిటినీ (అద్దకం వస్త్రంతోసహా) విక్రయించి వేసేదానికి బహుశా 1944 డిసెంబరు 31 ఆఖరుతేదీ కావచ్చును. రాష్ట్రీయ సంస్థాన ప్రభుత్వాలు కంట్రోలు బోర్డువారు చేసిన సిఫారసులనుసరించి పైతేదీ నిర్ణయమైందని తెలుస్తున్నది. అప్పటికి నిల్వవున్నసరకు అంతా అద్దకం గిడ్డంగి సమస్తమైన సరకు బయటపడవలసిందే.

కంట్రోల్ వ్యవహారంలో ఒక నూతన అధ్యాయం ఆరంభంకానున్నది. నిల్వలు జాస్తిగా వుండిపోయినందువల్ల, వాటిని మార్కెట్‌లోకి తెచ్చేసరికి ధరలుతగ్గి, కంట్రోల్ త్వరలోనే ఫలప్రదమైంది. ఆపరిస్థితి ఇక ఇప్పుడులేదు. ఐన ప్పటికీ అప్రమత్తులమై వుండవలెనని కంట్రోల్ బోర్డువారు తీర్మానించుచున్నారు. ఇటీవల యేర్పడిన బ్లాక్ మార్కెట్ పరిస్థితి వారు గమనించారు. ఈ దుస్థితిని అంతంజేయడానికి పెద్ద ప్రయత్నాలు చేయబోతున్నారు.

నిల్వసరకుల విక్రయం

సప్లయిమెంబర్ సూచన

బొంబాయి, మే 8:

ఆధికనిల్వలను విక్రయానికి లేవడంలో ప్రభుత్వం అవలంబించి దలచుకున్న విధానాన్ని సూచనప్రాయంగా సప్లయిమెంబర్ సర్ ఎ. రామస్వామి ముదలియార్ నేడు దయం బొంబాయి ప్రభుత్వ భవనంలో జరిగిన ఒక సమావేశంలో వెల్లడిజేసెను. సమావేశంలో బొంబాయి వ్యాపారప్రముఖులనేకులు హాజరైవుండిరి.

ప్రభుత్వానికి అత్యధికంగా నష్టంరాకుండా, దేశంలో యుద్ధానంతరం ఏర్పడనల ఆర్థిక పరిస్థితి భద్రతకు భంగం కలుగకుండా వుండేటట్లు నిల్వసరకుల విక్రయం జరగవలెనని ప్రభుత్వం సంకల్పించినట్లు భారతప్రభుత్వ సప్లయిమెంబర్ తెలియజేసెను.

స్టేట్సుమను న్యూసు ఎడిటరు

లండను, మే 8:

కలకత్తా స్టేట్సుమను పత్రిక న్యూసు ఎడిటరు జార్జి క్రోలీగారు ఇండియా కార్యాలయములో ప్రధాన సమాచార ఉద్యోగిగా నియమింపబడిరి. రాయిటర్.

గాంధీజీ ఆరోగ్యం

1 వ పేజీ తరువాయి

ధులకు చల్లని నీడను ఇవ్వగలవనే ఉద్దేశ్యంతో ఆ సమాధుల పక్కన రెండు వేపమొక్కలు కూడా నాటిపెట్టి వచ్చినారు. ఆ సమాధిస్థలము ఇప్పుడు రానురాను ఒక పవిత్రక్షేత్రమై పోతున్నది. ఒక గొప్ప యాత్రాస్థలమై పోతున్నది. గాంధీగారిని చూడటానికి వచ్చినవారు ప్రతివారూ ఆగాఖాను మందిరానికి వెళ్లి ఆ సమాధులను ఒక్కసారి కండ్లనిండుగా దర్శించుకోకుండా తిరిగిపోవడం లేదు.

సంపూర్ణ విశ్రాంతి

గాంధీగారికి ఈరోజంతా సంపూర్ణ విశ్రాంతి లభించింది. దర్శనానికి వచ్చిన ఆగంతుకుల సంఖ్యకూడా ఈరోజు చాలా తక్కువ. ఆవచ్చిన కొద్దిమందీకూడా, ఈరోజు మౌనవ్రతదినం కాబట్టి, ఆట్టే ప్రశ్నలువేసి గాంధీగారిని తొందరపెట్టలేదు. మధ్యాహ్నంపూట వైద్యశాలకు వెళ్లి ఎక్సరే ఫోటో తీసుకొనివచ్చిన పిమ్మట గాంధీగారు చక్కగా విశ్రాంతి తీసుకొన్నారు. ఎండ కూడా ముందు రోజున్నంత లేకేగా లేదు.

పాలూ, పుట్లూ, ఉడకబెట్టిన కాయగూరలూ ఇవే గాంధీగారి ప్రస్తుత ఆహార ద్రవ్యాలు.

గాంధీగారి ముందర సదా సర్వకాలాల పాటూ ఒక రాట్నమూ, పక్కమీద పేపర్లకట్టలూ తప్పడమే లేదు.

గాంధీగారు ఈరోజున చాలా గెలివిగా, కళకళలాడుతూ ఉన్నారు. విశాలమైన ఆ భుజాలూ, చెక్కిళ్ళూ, చేతులూ బాదామితైలపు జిడ్డుతో మెరిసిపోతూవున్నవి.

తక్షణ కార్యక్రమము

కస్తూరిబాయి స్మారకనిధి తాలూకు కార్యకర్త సమావేశం ఇక్కడనే 'పర్ణకుటి'లో ఏర్పాటుచేయడానికి ఏదోకొంత ప్రయత్నం జరిగింది. కాని, ఈ ఆలోచనకు గాంధీగారు సుముఖత చూపలేదని తెలుస్తున్నది.

10 వ తారీఖువరకూ కూడ ఆయన ఇక్కడ ఉండదలచినట్లు లేదని ఇందుకల్ల అర్థమవుతున్నట్లు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈరోజు మధ్యాహ్నము జరుగనున్న వైద్యపరీక్ష ముగిసీ ముగియంగానే తా నెక్కడికి వెళ్లిఉండవలచుకొన్నదీ గాంధీగారు తేల్చుకుంటారు. తొంభయి తొమ్మిదిపాళ్లు ఆయన జూహూకే వెళ్లుతారనీ, అదే ఆయనకు పరమసమ్మతమైన స్థలమనీ అనుకొంటున్నారు.

స్వార్థచింత లేని ఋషిసన్నిభుడు

న్యూయార్కు, మే 7:

'న్యూయార్కు టైమ్సు' విల్లావ్రాస్తోంది:—గాంధీ స్వేచ్ఛావర్తిగావుంటే పొచ్చు కంటసడా, లేక నిర్బంధంలో వుంటే ముప్పుతెచ్చి పెట్టగలడా అనే విషయమై గంటలకొద్దీ తర్కోపతర్కాలు సాగించవచ్చు. ఆయన మానసిక శక్తి అద్భుతము. ఆయన కారాగార బంధములను గూడా అధిగమించి దేశవ్యాప్తం కాగలదు. భారతదేశంలోని నిజపరిస్థితులు తెలుసుకోవాలంటే సెన్సార్‌షిప్ బాధ మాకు అడ్డువచ్చిహెచ్చుంది.

మహాత్ముడు విడుదల అయినాడు. చరిత్రలో చాలా విచిత్రార్యమైన వ్యక్తిగా వుండిపోగలడు. భారతదేశంలో బ్రిటిషు బావుటాను దింపించి, బ్రిటిషుపాలన నంతమొందించి బ్రిటిషువారిని భారతదేశ పొలిమేరలనుంచి తరిమికొట్టవలెనని వువ్వబింపాడు. అయినాగూడా వ్యక్తిగతంగా బ్రిటిషుపౌరులపై ఏమాత్రమునూ విద్వేషాన్ని వ్యక్తంచేసిన పాపాన పోలేదు. ఈ యుద్ధంలో పెద్దసర్మమూత్రాలకేమీ ముప్పువచ్చినట్లు ఆయన తలంచలేదు. అయినా భారతసరిహద్దులో బ్రిటిషుసేనలు నిలచి కాపలికాయటానికి ఆక్షేపణ లేలుపలేదు. పైగా జపానువాళ్లు దేశంలోకి వస్తే సహాయ నిరాకరణాన్ని జూప

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

తిరుపతి

మే 7: తిరుపతి పత్రికా విలేఖరులు ఈ దినము మహాత్ముని ఆయురారోగ్యములకు ప్రార్థించుచు విడుదల చేసినందులకు ప్రభుత్వమువారిని అభినందించిరి.

ధర్మవరము

మే 7.— శ్రీయుత దేవధర్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి రక్షస్థులుగ నుండి యింగను పూర్తిగా కోల్కొనలేదు. ఇచట ఎండవేడిమి యెక్కువగా నన్నందున విశ్రాంతికొరకు నిన్నరాత్రి మైసూరి మెయిలులో నిదటకుండి మైసూరు వెళ్లినారు. శ్రీ హట్టి శంకరరావుగారు వారి ననుసరించి వెళ్ళిరి. నిన్న వారిని దర్శింపగా ఉత్సాహముగ నుండిరి. ఆహారము సరిగ లేనందున నిశ్శక్తి కనబడినది.

బెజవాడ

మే 5:-శ్రీ శ్రీ శ్రీ ప్రాతః స్మరణీయ స్వామి హరిహరానంద సరస్వతీస్వామి వారు స్థాపించిన "అఖిలభారత వర్షీయ ధర్మసంఘ" కార్యస్థానము (గంగాతరంగ, నగవా, బనారెస్) నుండి ఆంధ్రప్రాంతీయ ధర్మసంఘముంత్రిగా శ్రీ కాశీ నివాసులు, బ్రహ్మశ్రీ చల్లా లక్ష్మణశాస్త్రిగారు పై ధర్మసంఘముయొక్క యుద్దేశ్యములను గూర్చి శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠభవనమున 8-5-44 బుధవారం సాయంత్రం ఉపన్యసించిరి.

ఆదభకు బ్రహ్మశ్రీ కాశా సూర్యనారాయణరావుపంతులుగారు రగ్రాసనాధిపత్యము వహించిరి.

ఆంగ్లభాష ప్రాముఖ్యం

పత్రికలో నిజాంప్రభువు వ్యాసము

హైదరాబాదు, మే 7:

ప్రాచ్య పాశ్చాత్య ఖండములలో సర్వసామాన్య భాషగా ఆంగ్లమువకుగల ప్రాముఖ్యమును విశదీకరించుచు ఘనత వహించిన నిజాంప్రభువు స్థానిక ఉర్దూ దైనిక పత్రికలో యీ క్రందిధముగా వ్రాయుచున్నారు: —

ప్రపంచమునందలి అన్ని దేశముల ప్రజలు ఆంగ్లము మాట్లాడుచున్నారు. ఆంగ్లములో మాట్లాడిన అర్థము చేసికొనుచున్నారు. అన్ని కళలను గూర్చియు, అన్ని శాస్త్రములను గూర్చియు యీ భాషలో గ్రంథములు కలవు. ఈభాష అనిరకాలములోనే ప్రాచ్య ప్రాశ్చాత్య ఖండములయందలి ప్రజల సర్వసామాన్య భాష కాగలదు. 'ప్రాతిపదిక ఆంగ్లము' నెడల ప్రజలు చూపుచున్న అభిమానము ఈ విషయమునే సూచించుచున్నది. నా సంస్థానమునందలి ప్రజలు, ముఖ్యముగా గొప్ప కుటుంబములవారు తమ సంకుచిత దృష్టిని విడనాడి తమ బాధ్యతలను యిప్పటికంటె సమర్థతతో నిర్వహింపవీలఘటనగాను ఆంగ్లభాషను నేర్చుకొనవలెను.' అ. ప్రె.

శ్రీ లక్ష్మణశాస్త్రిగారు ఆంధ్రదేశము నంతయు సంచారముచేసి అన్ని ముఖ్యస్థలములయందును సంఘముయొక్క శాఖలను స్థాపించుదురు. (జ. వి)

7వ ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యాయమండలి పరిషత్తు

బెజవాడ రామచంద్రారెడ్డిగారు ప్రారంభించారు

నెల్లూరు, మే 7:

నిన్న ఉదయం నెల్లూరు పురమందిరమున ఆంధ్రా టీచర్స్ ఫెడరేషను సమావేశమయింది. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ రావుసాహెబు పొణకా గోవిందురెడ్డిగారు (నెల్లూరు డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటు) సభకు ఆంధ్రదేశమునుండి విచ్చేసిన డెలిగేట్లను నందఱిని ఆహ్వానించుచు ఈ క్రింది విధముగ ఉపన్యాసముచేసిరి. "ఆంధ్రరాష్ట్రములోని పదునొకండు జిల్లాలలోని ఉపాధ్యాయులు తమ శాయశక్తులా ప్రయత్నముచేసి ప్రభుత్వమువల్లను, ప్రజలవల్లను గౌరవాదరణలకు పాత్రమునట్లుగా ఫెడరేషన్ సంస్థను బలపఱచవలసి యున్నది. చిన్నిపిల్లలకు విద్యాబోధ చేయుటలో నిమగ్నులై అపారసేవ చేయుచుండెడి ఉపాధ్యాయవృత్తిపై నాకెంతయో గౌరవ ప్రపత్తులున్నవి. ఉపాధ్యాయుల కిష్టదుండెడి ఇక్కట్టు నాకెంతయో అనుభవవేద్యమే. వారి స్థితిగతులను బాగుపరచవలసి వున్నది. దేశీయప్రజాళికలలో ఉపాధ్యాయుల స్థితిగతుల విచారణ ముఖ్యాంశముగ ఉండవలసి యున్నది: గతించిన కాలములోని మూకీభావము సమసిపోవలసి యున్నది. అందుకొరకు భావికాలములో జరుగబోవు కృషికి సూచనలు కనబడుతున్నవి. వైసరాయిగా ఇండియాకు రాకమునుపు లార్డు వేవెల్ ఇంగ్లాండులో చేసిన ఉపన్యాసాలలో ఇండియాదేశపు ఉపాధ్యాయులస్థితిగతుల విషయమైన ప్రశంసలును, ఇండియాకేంద్రప్రభుత్వపు విద్యాసలహాదారుడు జాన్ సార్జెంటుగారు తయారు చేసిన నివేదికయు యిందుకు తార్కాణలు. ఉపాధ్యాయులు దేశనిర్మాతలు యువకులను సునిశితబుద్ధులుగను వివేచనాపరులుగను న్యాయమార్గాసక్తులుగను చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులయందున్నది. ఇప్పటి యువకులలోని లోపములకు ఉపాధ్యాయులే నిందింపట న్యాయము కాదు. అయినను ఉపాధ్యాయులు తమ ఆదర్శప్రాయమైన నడతచే పిల్లల సన్మార్గవర్తులనుగ జేయగోరుచున్నాను. సార్జెంటు కమిటీని వేదికను అమలులో పెట్టుటకు వందలకోట్ల డబ్బు ఖర్చుకావలసి వున్నది. దేశాదాయము కొన్ని పదులకోట్లని వినుట కలవాటుబడిన మనకు ఈ విషయము బెదురు కలిగింపవచ్చును. ఒక్కొక్క పిల్లవానికి 30 రూ. చొప్పున ఖర్చుపెట్టదలచుట అతి సాహస మనిపింపవచ్చును అనగా దేశాదాయమంతయు ఒక్కవిద్యకే వినియోగింపవలసి వచ్చును. కాని ఈ అవిద్యాపిశాచమును నిర్మూలించుటలో ప్రభుత్వమును ప్రజలును కూడి పనిచేసి సార్జెంటు నివేదికను అమలులో పెట్టవలసియున్నది. లేనిచో జాన్ సార్జెంట్ గారే చెప్పినట్లు ఎప్పటికినీ మనము ప్రపంచ జాతులలో అనుమస్థానము నాక్రమించి యుండవలసివచ్చును. ఈ విషయమై చెప్పుచు సర్ జోగేంద్రసింగ్ గారు దేశీయసాంఘిక పరిస్థితులపై ఆర్థిక పరిస్థితి ఆధారపడియున్నదనియు, ఉత్పత్తి అంశములలో తగిన పౌరసత్వ బాధ్యతలు గల మనుష్యోత్పత్తి ముఖ్యాతి ముఖ్యమనియు ఇందులో డబ్బును విరివిగ వెచ్చింపవలసినదనియు అనిరి. 20 తే అక్టోబరు 1938 లోనే దీనిని చర్చించుచు హిందూ పత్రిక కూడ ప్రణాళికలో కోరిన డబ్బును చూచి విభ్రాంతులము కావలసినఅవసరము లేదనియు సరిగా వినియోగించినచో దేశములోని ఆర్థిక సంపదలు యింతకన్నా పదికాదు పండ్రెండింతల ఖర్చునుకూడ భరింపగలవనియు జెప్పినది. ప్రైమరీ విద్యలో కొంత ఆనవసర ఖర్చు కలుగుటవలన ముఖ్యముగా రాజ్యాంగభాషయను ఆంగ్లమును ప్రైమరీ పాఠశాలలలో చెప్పక పోవుటచే గ్రామస్థులలో తాము లోకువపడెదమేమను భయముతో పెద్దకండ్రీ విద్యను తామా విద్యకనర్హులైనను ప్రాకులాడుచున్నారు. ఆంగ్లమును నేర్చిన విద్యాధికులు తామొక ప్రత్యేకజాతిగ భావించి మెలగుచున్నారు. ఈ విషయమును గుర్తించి చర్చింపవలసియున్నది." అని శ్రీ రావుసాహెబ్ గోవిందురెడ్డిగారు చెప్పారు. తరువాత శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు సభను ప్రారంభించుచూ ఆంధ్ర ఉపాధ్యాయులందఱు నడుముకట్టుకొని తమ పిల్లలలోని ఉపాధ్యాయ మిత్రుల కడుకష్టము పొరుగొనుటకు ఆంధ్రా టెచర్స్ ఫెడరేషన్‌ను బలీయముగ జేసి తమ్మాలనుచు తమ ఆదర్శములను ప్రభుత్వమువారి కలుకపుంచి కృతకృత్యులగుదురుగాక యని వీరు ఉపాధ్యాయుల కుద్బోధించిరి. పిమ్మట ఫెడరేషన్ అధ్యక్షులు మామిడిపూడి వంకటరంగయ్యగారు కార్యదర్శులకు అధ్యక్షులయిన శ్రీ రావుసాహెబ్ డాక్టర్ బి. వి. నారాయణస్వామినాయుడుగారిని అధ్యక్షపదవిని స్వీకరింపమని గోరుచు వారు ఆంధ్రులనియు చెప్పి అన్నామలై విశ్వవిద్యాలయమునకు చేసిన సేవయు, పచ్చయప్ప కాలేజికి ప్రిన్సిపాలుగా చేయుచున్న సేవయు, ఆర్థిక శాస్త్రవేత్తయై అందుకొనుటకై చేయుచున్న కృషియు సభవారి కెఱుకచేసిరి.

డాక్టర్ నారాయణస్వామినాయుడుగారి అధ్యక్ష ప్రసంగంలోని భాగములు ఆంధ్రపత్రిక ఇదివరకే (6-5-44) ప్రకటించినది.)

పిమ్మట ఆంధ్ర టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యస్. యస్. సోమయాజులుగారు (తణుకు) గత వార్షిక నివేదిక చదివిరి. అటుతర్వాత అనంతపూర్ లోని రీజియనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అయిన శ్రీ సి. సత్యానందముగారు బ్యాలేయము విద్యారహస్యము గురించియు అంగుళ కలము ఏర్పాట్లను గూర్చియు ముచ్చటించిరి. పిమ్మట కార్యదర్శి సంవత్సరములో ఏర్పాటుచేసిన విద్యావిషయిక ప్రదర్శనమును తెలిపిరి. మచిలీపట్నం హిందూ హైస్కూలు నందియు, నెల్లూరు వెంగళరావు హైస్కూలు గవర్నమెంటు ట్రయినింగ్ స్కూలు నెల్లూరునుండియు ఇండియన్ లేబరు బ్రేబ్యువల్ వారినుండియు విద్యావిషయక ప్రదర్శనములు పంపబడినవి. ఎన్నికయు జయప్రదముగ జరిగినవి.

టెక్స్‌టైలు కమీషనరు ఉత్తరువు

గుడ్డలవర్తకులు సీలింగు రేట్లమీద రుసుములు, ధర్మములు వసూలు చేయకూడదు

చీరాల, మే 7:

మదరాసు రాష్ట్రీయ టెక్స్‌టైలు కమీషనరుగారు డివిజనల్ టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసర్లకు ఒక ఉత్తరువు పంపెను. ఆ వుత్తరువులో ఏ గుడ్డలవర్తకుడైనను నూలువర్తకుడైనను పరే పరుకు అమ్మునప్పుడు కంట్రోలు రేటు మీద రుసుములు గాని ధర్మములనిగాని పెచ్చుధర వసూలు చేయకూడదనియు అట్లు వసూలుచేసిన అట్టి వారి లైసెన్సు రద్దు చేయుటయు వారిని ప్రాసిక్యూషను చేయుటయు జరుగునని యు జెప్పబడెను. సీలింగు రేటు మీద సేల్సుటాక్సు వసూలు చేయవచ్చుననియు అదియైనా గుడ్డల మీద వసూలు చేయవచ్చుననియు నూలు అమ్మకముల మీద వసూలు చేయకూడదని తెలుపబడెను.

పై అర్డరు ననుసరించి ఈ పూరి గుడ్డల వర్తకులు సీలింగు రేట్ల మీద రుసుములని గాని, ధర్మములని గాని అమ్మకముల మీద వసూలు చేయడము లేదు.

అ. భా. పత్రికాప్రదర్శనము

బెజవాడ, మే 8:

ప్రథమ అ. భా. పత్రికా ప్రదర్శనము ఈ సంవత్సరము బెజవాడలో ఆంధ్రదేశ న్యూస్ సర్వీసువారి యాజమాన్యమున జరుగును. ఈ ప్రదర్శనమునకు యుద్ధపూర్వ సంచికలను ప్రస్తుతసంచికలను పంపవలసినదిగా శ్రీచల్లపల్లి రంగారావుగారు (ఆంధ్రదేశన్యూస్ సర్వీసు మేనేజింగు సంపాదకులు) పత్రికా సంపాదకులను, పత్రికా యజమానులను కోరుచున్నారు.

అస్సాంలో స్ఫోటకం: వారంలో 152 మంది మరణం

షిల్లాంగ్, మే 6:

అస్సాం రాష్ట్రంలో ఏప్రిల్ 22 వ తేదీతో ఆఖరైనవారంలో 428 మందికి స్ఫోటకం పొసింది. 152 మంది మరణించారు. కొహిమా ప్రాంతంలో ఎంతమందికి స్ఫోటకం పోసిందీ వార్త రాలేదు. ఇదే వారంలో అస్సాంలో కలరావల్ల 48 మంది మరణించారు.

రేషనింగు బియ్యం-ప్రజలకోరికలు

హిందూపురము, మే 6:

ఇక్కడి ప్రజలు ప్రస్తుతము గజ్జి, కురుపులు, కడుపుకొప్పు, భేదులు తదితర వ్యాధులతో బాధపడుచున్నారు. రేషనింగు ఈ మునిసిపాలిటీలో ప్రవేశపెట్టబడినప్పటి నుండి ఒకేరకమైన చౌకరకపు బియ్యాన్ని రేషనింగు డిపోలలో విక్రయించుటవలన పై వ్యాధులు ప్రబలుతున్నవి. మంచి రకపు బియ్యాన్ని సరఫరా చేయవలసిందిగా అధికార్లకు ప్రజలనేకసార్లు విన్నపాలు చేసియున్నారు.

కృష్ణాజిల్లా హిందూస్థానీ ప్రచారక శిక్షణ శిబిరము

మే 10 వ తేదీనుంచి జూను 9 వరకు హిందూస్థానీ ప్రచారకులకు వేసంగిలో కొమరవోలు ఆశ్రమములో కృష్ణాజిల్లా హిందూస్థానీ ప్రచారక మండలి తరపున అధ్యయన తరగతులు జరుపబడును. ప్రారంభకులు మోటూరి సత్యనారాయణగారు అధ్యక్షులు అట్లూరి ధర్మారావుగారు.

ఒక టోకువర్తకుని కొట్టు సోదా

రూ 1½ లక్షల బంగారం దొరికెను

మదరాసు, మే 7:

చైనాబజారులో టోకు వ్యాపారపు కంపెనీయగు ఆర్. సి. కంపెనీ కొట్టును సివిలు సప్లయిల ఇన్‌స్పెక్టరు మెహిడీగారును, పూలంగడి పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ లోకనాథ మొదల్యారుగారును నిన్న సాయంత్రం సోదాచేయగా అక్కడ ఒక గదిలో అక్రమముగా అనేక గడియారాలు దొరికెను. వారు మరికొంత సేపు సోదా చేయగా దాదాపు రూ 1½ లక్షల విలువగల 1922 తులముల రిజర్వుబ్యాంకి బంగారము బొంబాయి టంకాల బంగారము ఒక బాక్సు చెక్కపెట్టెలో దొరికెను. ఇంకా 2902 హైదరాబాదు రూపాయ నాణెములు కూడా దొరికెను. ఆ బంగారమును వెండి నాణెములను పోలీసులు సీజుచేసిఉంచారు అక్కడ దొరికిన యీ ఆస్తి విలువ అనేక లక్షలై యుండునని ఎంచబడుచున్నది.

అక్రమ నిలవ, అధిక లాభాల నిరోధపు ఆర్డినెన్సు క్రింద యీచర్య గైకొనబడెను.

పుస్తకాల చోరీనిమిత్తం అరెస్టులు

మదరాసు, మే 8:

ఒక పుస్తకాల కంపెనీలో యిటీవల చాలా గ్రంథాలు చోరీపోయిన సందర్భమున పెరుమాళు, శరవణం, శంకరనారాయణ అను వారిని నిన్నటి రోజున పోలీసులు అరెస్టుచేశారు. చోరీపోయిన వాటిలో 564 గ్రంథాలు దొరికినవి. దర్యాప్తు సాగుచున్నది.

ఎలెక్ట్రిక్ బల్బులను ఎక్కువధరకు అమ్మినందుకు కేసు

గత డిశంబరు 12 వ తేదీని జార్జిటవును మంగమ్మాళ్ వీధి నెం 7 కాపరస్థుడు శ్రీ టి. వి. రంగనాయకులు నాయుడు ఒక డజను ఎలెక్ట్రిక్ బల్బులను అసలు క్రయం రూ 8-4-0 అయియుండగా రూ 36 లకు అమ్మి అక్రమలాభం పొందెనని పోలీసులు యీదినం ఆతనిమీద రాజధాని మూడో మేజిస్ట్రేటువద్ద అక్రమనిలవ అధికలాభాల నిరోధపు ఆర్డినెన్సు క్రింద కేసు పెట్టిరి.

మదరాసు రేడియో

11-5-1944 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1-0 యన్. పద్మ (విడేలు) 1-40, 3-0 రికార్డులు. మ॥ 2-10; రా॥ 10 0 చి. రామలింగం. మ॥ 2-30; సా॥ 4-30 వి. యస్. లక్ష్మీనారాయణన్. సా॥ 5-30 ఏ. యస్. పంచాపకేశన్. 7-0 వాద్యసంగీతం, 8-0 యుద్ధగతి కార్యక్రమం. 9-0 యుద్ధసహాయ్య యత్నంగూర్చి ప్రసంగం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 యుద్ధవార్తలవిమర్శ (తెలుగు) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥9-20 ఏ.యస్. పంచాపకేశన్.

12.5-1944 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 రాజలక్ష్మి హేమలత. మ॥ 1-0 స్త్రీలకై తెలుగుపాఠప్రసారం 7-40 3 రికార్డులు. 2-30 సా॥ 4-30 వి. కే. రంగాచారి. సా॥ 5-30 రా॥ 8-30 ఈమని శంకరశాస్త్రి (వీణ) రా॥ 8-10 బెంగుళూరు నాగరత్నం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 రసతరంగిణి (తెలుగు వివిధకార్యక్రమం) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, మే నెల 9 —

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపోస్టాగిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు కిలో ఆపీసువెల 70-3-0: 71-0-0 వేరుపెనగ బూనె (ఇంగ్లీసు కాండి 500 పౌనుగలది) 1 కి టిక్కురకం 160-0-0 ఎక్సుపెల్లర్ పేల్చటాక్కుతో పాటు 164-0-0 టు 165-0-0 పెంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 1 కి 17-0-9 కొబ్బరికాయలు (ఏలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొబ్బరిచిరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ దిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీసు కాండి 500 పౌనుగలది 11 వ రకం 205-0-0:

దక్కెర: కాన్పూరు 45-12-9. 48-14-3.

లోహపు మార్కెటు: ఇనుము రమ్మిచీలలు 1" రు. 1-4-0: 2" నుంచి 3" పౌను 1 కి 1-0-0 3" నుంచి 6" పౌను 1-0-0: ఇనుము కొయ్య మర చీలలు షిరింగు 1 కి 2-12-0: 4-8-0 చేతపంపులు నెం.2 34-0-0 ఇంగ్లీసు. చేతపంపులు ఇండియను రకము 26-0-0: గొల్లమూడుల పంపులు 1¼" 1½" 12-0-0. కుళాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0. కుళాయిల ఇత్తడిమూతలు ¾" 2-12-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు (హాండ్రెడ్ వెయిటు) 18-0-0. 60-0-0: ఉక్కు యిరుసు కడ్డీలు 60-0-0. ఎం. ఎస్. రౌండు రేసులు ¾" 25-0-0. ¾" 20 నుంచి 25 ½" 17 నుంచి 25: ఉక్కు రేసులు 4" × 2" × 2" 13 రేకుంకర్డ 50-0-0: మలాముగేటు 26 వి. డబ్ల్యు. జి. 60-0-0 24 వి. డబ్ల్యు. జి. 45-0-0. 22 వి. డబ్ల్యు. జి. 55-0-0: మలాము తీగెలు 16 నుంచి 18 వరకు 200-0-0. మలాము తీగెలు 20 నుంచి 22 వరకు 300-0-0. 350-0-0: యం. యస్. అస్తరియనులు మరలు 1 పౌ ½" 1-4-0. ½" పైగ 1-0-0: ఇత్తడి. సుంద్రకడ్డీలు ¼" నుంచి ¾" 2-13-0 యల్. వి. ¼" పైగా 2-14-0.

వాగార్డు ప్రావిడెంట్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

308,309, లింగిచెట్టివీధి, జి. టి. మదరాసు.

మెసర్సు. పి. సూర్యనారాయణ, ఎస్. చెన్నయ్యప్ప మొదలియార్, వి. ఎస్. కృష్ణస్వామిగార్లు మా కంపెనీ డైరెక్టర్లబోర్డులో డైరెక్టర్లుగా చేరియున్నారని తెలియపరచుటకు సంతసించుచున్నాము.

మదరాసు, 8-5-1944 } హెచ్. డి. రాజా, డైరెక్టర్.

N. P. B. V. 2.

శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మిసుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము, చింతలూరు.

ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 30 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము

గ్యారంటీ చికిత్స

రెడ్డి అండ్ కో., గోపాలపురం, తూ॥ గోదావరి.

వసంత కుసుమాకరము

మధుమేహము, రాచకురుపులు, జీర్ణశుక్రవ్యాధులు, కక్లనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

ఎనామిల్ పాత్రములు

మా క్రొత్తమోస్తరు ఎనామెల్ సామాగ్రి ప్రఖ్యాతిగాంచినవి. కరగించుట, పోతపోయుట, ఎనామెల్ చేయుట మున్నగు పనులన్నియు మా వర్క్షాపులలోనే ప్రత్యేక విధానమున నిర్వర్తింపబడుచున్నది. అందుచే ఇవి ఎక్కువ అందముగా నుండి ఎక్కువకాలము పనిచేయును. సర్వసాధారణముగా వాడుకలోనుండు పట్టు. నీరుకాచే గిన్నెలు, చేరులు కడుగుకొనే గిన్నెలు పొడుగాటి గిన్నెలు, మంచినీటి కుండలు, ప్లేటులు, మూత్రవిసర్జన పాత్రలు, గరాటులు, భోజనమునకు వినియోగపడు సామాగ్రి మున్నగు వివిధ రకములు మావద్ద దొరుకును.



KAMANI ENAMEL INDUSTRIES LTD. Kalyan. G.I.P.

క మా ని ఎనామిల్ పాత్రములు

Agents: W. LESLIE & CO. (Bombay) LTD. Elphinstone Circle Fort, Bombay.





ఇప్పుడు ఆ పిల్లదగ్గర కూర్చుని ఆటలాడే దినములు గడచినవి. ఇప్పుడు స్వతంత్రముగా ఆడుకొనుటకును, ఫలహారములు కొనుటకును యితర బిడ్డలతో ఆడుకొనుటకును యిష్టపడు చున్నది. కాని యింటికి వచ్చునప్పుడు ముఱికితోను చమటతోను వచ్చుచున్నది.

కాని అమెకు తరుచుగా లైఫ్‌బాయ్‌తో శుభ్రము జేసికొనుట నేర్పిన ముఱికి ఆమెను ఏమియు చేయలేదు. ఇది మిక్కిలి ముఖ్యము. బిడ్డలకు జబ్బును పుట్టించి చర్మమును కూడా వికారముగా జేయగల క్రిమి కీటకములు ముఱికితో యున్నవి. కాని లైఫ్‌బాయ్ అలవాటు ముఱికివలని సంభవించు అన్ని అపాయముల నుండియు బిడ్డలను కాపాడును. లైఫ్‌బాయ్ విషక్రిమినాశన సబ్బు. హిందుదేశము సంతటికి ఆరోగ్యమును కాపాడగల మూల వస్తువుగల సబ్బు ఇదొక్కటి మాత్రమే. అందుచేతనే ఇది లోకప్రసిద్ధి గాంచినది.

లైఫ్‌బాయ్

మంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది ఇది మంచి అలవాటు



ఇప్పుడు మైసూరు కాగితంలో వచ్చుచున్నది

L. 52-169 TL LEVER BROTHERS (INDIA) LIMITED

'జాతీయప్రభుత్వాన్ని స్థాపించాలి'

బ్రిటిషు లేబరుపార్టి సమావేశాలకి తీర్మానాలు

లండను, మే 9:

మూడురోజులు లేబర్‌పార్టీ సమావేశాలు జరుగబోతోంది. వారి ఎజెండాలో 14 తీర్మానాలు వున్నాయి. వైస్రాయ్ పరిషత్తు జాతీయసంఘంనాడు కోటిస్తాన క్రింద తీర్మానం పెట్టనుద్దేశించి వున్నది. కేంద్రజాతీయ ప్రభుత్వస్థాపనకు భారతీయులు స్వేచ్ఛగా వ్రాలి వారి రాజకీయ ప్రణాళికకు అనుగుణంగానే వుంటే వారి కోర్కెప్రకారం జరిపినట్లయితే భారతదేశంగూడా ఫాసిస్టు వ్యతిరేక రాజ్యాలతో కలసి సంఘటిత సహాయకారులుగా భారతనాయకులను వదలిపెట్టాలనీ, రాజకీయఖైదీలకు విమోచన నిస్తామనీ, భారత ప్రజాభిమతాన్నెరిగి వారి విశ్వాసానికి పాత్రమైన భారతప్రజా ప్రతినిధుల ప్రభుత్వాన్ని స్థాపించాలనే సరణులుగూడా అనేకం వచ్చాయి

లేబర్‌పార్టీ కార్యవర్గమునకు నామినేషన్లు

లండన్, మే 9:

లేబర్‌పార్టీ కార్యవర్గమునకు నిమోజీ. పబడినవారిలో, పదకు పార్టీస్వీకారహోదములలో వాదోపవాదములకు కారణభూతులైన ఈ క్రిందివిషయాలు కలవు.

(1) హౌర్డర్టు మారిసన్: ఈతడు గత సంవత్సరము కార్యవర్గసభ్యత్వము గోల్పోయియుండెను (2) అనురిన్ బెవన్: ఈతని పార్లమెంటరీ లేబర్ పార్టీలండి వెడలగొట్టవలెనని యిప్పుడు సహాయసంగ బడుచున్నది. (3) ఎమాన్యుయల్ షిన్‌వెల్: రవాణాసాధనాలకు సంబంధించిన విషయములలో ఈతడు లేబర్‌పార్టీవారి ప్రవీణుడు. ముందు ప్రధానియగుటకు ఈతనికి అవకాశములు కలవని యనుచున్నారు.

రాయిటర్.

చైనా పూర్వమంత్రుల శిక్షలు

లండను, మే 8:

అక్రమపద్ధతుల మీద బియ్యము వ్యాపారము జరిపినారనే నేరముపై నాన్‌కింగు చైనా ప్రభుత్వము పూర్వ ఆహారమంత్రి అయిన కూ కాంగునకు, ఉపఆహారమంత్రి అయిన చోరెహ్‌లెన్‌గారికి మరణశిక్ష విధించెను. తరువాత జపానువారి ఆధిపత్యము క్రింద ఏర్పడిన చైనా "జాతీయ" ప్రభుత్వము ఆ శిక్షను 10 సంవత్సరముల జైలుకు తగ్గించినట్లు జర్మను వార్తాసంస్థ ప్రకటించెను. రాయిటర్.

జర్మను కాన్వాయిమీద దెబ్బ

ఇంగ్లీషుకాలవలో మిత్రనావల చర్య

వాషింగటను, మే 8:

అడ్మిరాల్టి ప్రకటన యీలా దెలుపుచున్నది.

కోస్తా పహారానావలు ఇంగ్లీషు కాలవలో సోమవారం ఉదయమున ఒక బలమైన కాన్వాయిని అటకాయించి దెబ్బతీసెను మిత్రనావలు శత్రునావలకు అనతిదూరంలోకి వెళ్లి దగ్గరనుండి ఒక జర్మను సప్లయి నావకు, మరొక ట్రాలరుకు టార్పిడో దెబ్బలుకొట్టెను. ఆ రెండు నావలు మునిగియుండునని నమ్మబడుచున్నది. ఇంకా వేరే జర్మను నావలకు పిరంగిదెబ్బలు తగిలెను. మిత్రనావలు నడిపిన ఫ్రెంచినావికులకు నష్టమేమీ కలుగలేదు. మననావలు కొద్దిగామాత్రమే పాడయ్యెను. అన్నియును రేవులకు భద్రముగా తిరిగివచ్చెను. రాయిటర్

బెర్లిన్‌పై దాడి

లండను, మే 8:

బెర్లిను, బ్రన్‌స్విక్ నగరాలపై నేడు అమెరికను భారీబాంబర్లు గట్టిదాడులు జరిపినవి. ఫ్రాన్సు ఉత్తర భాగంలోని శత్రుస్థావరములపై ఎడతెగకుండా 36 గంటల సేపు మిత్రరాజ్య విమానాలు విధ్వంసక చర్యలు జరిపినవి..

ఈ దాడులలో జరిగిన సంఘర్షణలవల్ల 199 జర్మను విమానాలు నాశనమైనవి. 86 అమెరికను బాంబర్లు, 18 స్పిటరు విమానాలు తిరిగి రాలేదు.

ఇటోచైనాపై దాడి

లండను, మే 8:

చైనాలోనుండి అమెరికా బాంబర్ విమానాలు వెళ్లి ఇండోచైనా ప్రధాన నగరం హైఫాన్‌పై సోమవారం నాడు దాడి జరిపి వచ్చినవని జపాను వార్తాసంస్థ ప్రకటన. పసిఫిక్ యుద్ధం ఆరంభమైన తరువాత హైఫాన్‌పై దాడి జరగడం ఇదే ప్రథమం.

సెబాస్టపోలుపై సోవియట్ల ఉచ్చు

శత్రు రేవు రక్షణల విధ్వంసం

మాస్కో, మే 8:

సెబాస్టపోలులో బలముగా స్థావరాలను ఏర్పరుచుకొనియున్న జర్మను ఫాసిస్టు సేనలపై సోవియటు సేనలు చాలా శక్తిమంతులు విమానాల సహాయంతో మే 7వ తేదీని పెద్దపెట్టున దాడులు గావించెను. రెండురోజులపాటు ఘనకుల సమరం జరిగినమీదట మనసేనలు శత్రుప్రతిఘటనను చెదరగొట్టి సెబాస్టపోల్‌లో శత్రువుయొక్క ప్రధానరక్షణ శ్రేణులు ఛేదించాయి. సోవియటుసేనలు 4 మైళ్ల దూరం పురోగమించి సెబాస్టపోలువద్దగల ముఖ్యమైన వస్తుప్రదేశాలను, బలమైన రక్షణ కేంద్రాలను ఆక్రమించాయి.

సోవియటు సేనల విస్ఫోటనను ఆపుటకు జర్మనులు చాలా కాల్బలాలు, టాంకులు ఫిరంగులు యుద్ధరంగంలో ఉరికించి తిగుదాడులు గావించారు. ముంగుకు కడు ఉద్ధృతముతో పురోగమించిన సోవియటు సేనల తాకిడికి ఆగలేక జర్మనులు అపారముగా నష్టపడి బ్లాక్‌క్ల స్థలముగా వదిలిపోయిరి. సాపువ్‌గోరా ప్రాంతాన 4000 పైగా జర్మనుసైనికులు హతులైరి.

జానీకి పడమరగా జర్మను కాల్బలాలు టాంకులు ఉదయంపూట తీవ్రమైనదాడులు ప్రారంభించాయి గాని సాయంత్రమునకికి యథాస్థానములకంటె వెనుకకు నెట్టివేయబడినవి. రాయిటరు

జర్మను ప్రకటన

బర్లిను, మే 8:

సోవియటుసేనలు సెబాస్టపోలుపై పెద్ద దాడులు సాగించెనని నేటి జర్మను ప్రకటన దెలుపుచున్నది. దక్షిణరంగంలో తీవ్ర పోరాటం జరిగిన మీదట శత్రువు ఒక గండిని సాధించగల్గెనని ఆ ప్రకటన దెలిపెను. (రాయిటరు.)

జర్మన్లపై ఎదురుదాడులు రష్యన్ల నిరోధం

మాస్కో, మే 8:

జానీ (రుమేనియా రంగు)కి పడమట జర్మనులు కాల్బలములను, టాంకులను ప్రయోగించి కరకరగా సోవియటు సేనల స్థావరములపై దెబ్బతీసారు రష్యనులు శత్రువును జయప్రదంగా డీకొని, వెనకకు తరిమివేసిరి.

స్టానిస్లావ్ ఆగ్నేయాన జర్మనులు పర్యవేక్షణచర్యలు జరుపుచున్నారు వైరుధ్యపు దాడులు సాగిస్తూనేవున్నారు.

సెబాస్టపోలు యుద్ధం ఇంకా సాగుతున్నది.

మాస్కో ప్రకటన

మాస్కో, మే 7:

సెబాస్టపోలుపై సోవియట్లు ఉచ్చు మరింత బిగింపబడుచున్నది అచ్చట జర్మను సేనల అంత్యకాలం ఆసన్నమగుచున్నదని దీని బట్టి విదితమగుచున్నది గత 48 గంటలలో సోవియటు విమానాలు శత్రు విమానాలు కాన్వాయిలమీదను, రేవు రక్షణల మీదను, అతి తీక్షణముగా విజృంభించెను. సెబాస్టపోలు రేవులోనే అనేక శత్రు నావలు ధ్వంసమైనవి. తిప్పించుకొనిపోవటానికి యత్నించిన అనేక నావలుకూడా ముంచబడెను. సోవియటు బాంబర్లు సెబాస్టపోలు రేవులోని విమానాశ్రయశత్రువులను నాశనమొనర్చుటకు ముఖ్యంగా ప్రయత్నించెను. పెట్టనీసేల యుద్ధం యింకా మందగానే యున్నది. దిటవులేని మన రక్షణలను కనుగొనుటకై శత్రువు ముఖ్యంగా స్టానిస్లావు ప్రదేశమందు ప్రతిరోజు శోధిస్తున్నాడు.

నేటి జర్మను ప్రకటన యీ క్రిందికీతి నున్నది.

సెబాస్టపోలు ముందర ముఖ్యంగా ఉత్తరభాగంలో శత్రువు విశేష శతఘ్నులు, విమానాల బలముతో దాడులు సాగించెను.

41 శత్రు విమానాల విధ్వంసం

మాస్కో, మే 8:

నేటి రాత్రి సోవియటు ప్రకటన యీలా దెలిపెను.

మే 7వ తేదీని యుద్ధరంగంలో ఎన్నదగ్గ మార్పేమీ లేదు నిన్నటి రోజున అన్ని రంగాలలో మన సేనలు 14 శత్రు టాంకులను నిరుపయోగ మొనర్చెను. విమానయుద్ధంలోను విమానఘ్న శతఘ్నుల చేతను 41 శత్రువిమానాలు ధ్వంసం గావింపబడెను. రాయిటరు.

బెర్లిన్‌పై దాడి

లండన్, మే 4:

బెర్లిన్, బుఖారెస్టు నగరాలపై, పారిస్ నగరానికి 35 మైళ్ల తూర్పునగల శత్రుస్థావరములపై, మిత్రరాజ్య విమానాలు అనేకం వెళ్లి విధ్వంసక చర్యలు జరిపి వచ్చినవని జపాను వార్తాసంస్థ ప్రకటన. పసిఫిక్ యుద్ధం ఆరంభమైన తరువాత జపానుపై దాడి జరగడం ఇదే ప్రథమం.

శత్రునావల ముప్పు

6 నావల మునుపు: ఇతరనావలకు నష్టము

మాస్కో, మే 8:

నేటిరాత్రి నాకాశాఖవారును, విమానశాఖవారును సమష్టిగా ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

సబాస్టపోలు పశ్చిమమున సముద్రములో కొన్ని శత్రు రవాణా నావలు ప్రయాణము చేయుచుండెను. సాయుధ నావలు వానిని రక్షించుచుండెను. ఈ నావలముఠాను నల్లసముద్ర నౌకాదళమునకు జెందిన పహరా విమానములు చూచి వానిపై బాంబులవర్షము కురిపించెను. నూటిగా బాంబులు పడుటవల్ల మొత్తం పదివేల టన్నుల సరుకు చేరవేయు నాల్గు రవాణా నావలు మునిగిపోయెను ఒక పెట్రోలుకట్టరు, అనేక చిన్న నావలు గూడ మునిగిపోయెను. ఇతర నావలకు చాల నష్టముకలిగెను. రాయిటర్

'అట్లాంటిక్ ప్రణాళికలో మార్పులు అవసరం'

ఇటలీకి మాజీరష్యారాయబారి సూచన

'బేషరతుగా శత్రువు లొంగుపాటు' అని సిద్ధాంతీకరించడం కూడదు

మాస్కో, మే 7:

బేషరతుగా శత్రువు లొంగిపోవలెననేది సిద్ధాంతం కారాదనీ, అట్లాంటిక్ ప్రణాళికలో కొన్ని అంశములకు అభివృద్ధి అవసరమనీ ఇటలీకి మాజీరష్యారాయబారి బోరిస్ స్టెయిన్ సూచిస్తూ 'యుద్ధం: కార్మికకర్తవ్యం' అనేపత్రికలో దీర్ఘవ్యాసం వ్రాశాడు. బోరిస్ అభిప్రాయం లోమాస్కో, టెహరాన్ ప్రకటనలు అట్లాంటిక్ ప్రణాళికకంటె చాల ముందడుగువేసినవి గాని అతివేగం మాస్కు చెందే అంతర్జాతీయపరిస్థితికి సంబంధించిన సమస్యల కన్నిటికీ వాటిలో సమాధానాలు లేవు ప్రత్యేకదేశాల నిజపరిస్థితులను గమనించక, అని జేమరతుగా లొంగిపోవలెనని గ్రుడ్డిగా సిద్ధాంతీకరించరాదని రచయిత వ్యాఖ్యానిస్తున్నాడు.

అట్లాంటిక్ ప్రణాళికలోని ప్రధానాంశములను మరింత చక్కగా నిర్వేదించే నిమిత్తం మిత్రరాజ్యప్రతినిధులు చర్చలు సాగింపవలెనని వ్యాసకర్త సలహా ఇచ్చెను. అట్టి చర్చలు నాజీజర్మనీకి లేక లండన్‌లోని అభివృద్ధి నిరోధక పోలండ్ ప్రవాసులకు సహాయపడేలా వుండరాదని ఆయన హెచ్చరించెను. జర్మనీ ఆక్రమిత రాజ్యములలోని ఫాసిస్టు విరుద్ధశక్తులకు బాగా సహాయపడి ఆదేశములు జర్మనీనుండి విడిపడిపోయి మిత్రరాజ్యాలతో కలిసి శత్రువుతో పోరాడేందుకు అనువుగా చర్చలు సాగించవలసిన అవసరం గలదని బోరిస్ ప్రకటించాడు.

పోలండుతో సమాధాన పడడానికి సోవియట్‌రష్యా మాతనంగా ఉద్యమించిన ఈ సమయంలోనే అంతర్జాతీయ విషయములను మిత్రరాజ్యములు చర్చించవలెననే సూచన బయలుదేరడం గమనార్హమైన సంగతి.

ఏడెన్ ప్రాంతంలో క్షామము

బ్రిటిష్ విమానముల సహాయము

కైరో, మే 7:

ఏడెన్ కోస్తాకు 120 మైళ్ల దూరమున నున్న వాడిహాడియాటులో తిండిలేక మలమల మాడుచున్న వేలకువేల అరబ్బులను రాయల్ విమానములు రక్షించినవి. ఏడెన్ గవర్నరు మధ్యప్రాచ్య సైనికాధికారికి గావించిన విజ్ఞాపనను ననుసరించి ఈ విమానములు ప్రతిరోజు 30 టన్నుల ధాన్యమును సరఫరా చేయుచున్నది. మూడేండ్లవంతి వర్షము లేకపోవుటచేత వాడిహాడిమట్‌లో దుర్భరదశ మరణశిక్షపడినది. మరణసంఖ్య హెచ్చు. ఒంటెలలో 2/3 వంతులు మరణించినవి చికిత్సకై ఆసుపత్రులు యేర్పరుపబడినవి. ధర్మసత్రములలో ప్రతిరోజు 16 వేల ప్రజలకు అన్నము పెట్టుచున్నారు. ఈప్రజల సహాయార్థము బ్రిటిషు ప్రభుత్వమువారు 3,00,000 పౌను లొసంగిరి. (రాయిటరు)

రాడికల్ డిమాక్రాటిక్ పార్టీసభ

పూణా, మే 7:

నేటి సాయంకాలము కువ్వర్ ఆనందసింగు ఎమ్. ఎల్. ఏ. గారి అధ్యక్షతను గనుల పనివారిసభ జరిగెను. ఈ సభతో రాడికల్ డిమాక్రాటిక్ పార్టీ ప్రత్యేకసభ నేడు సమాప్తమయ్యెను. ఎమ్ ఎన్. రాయ్ గారును, ఇండియను లేబర్ ఫెడరేషను కార్యదర్శి ఏ. కే. ముఖర్జీగారును వారు సభలో నుపన్యసించిరి.

ఉదయము మహాసభవారు సమావేశమై పరపతి సంఘోద్యమమును గూర్చియు, 'పేపిల్సు కన్వెన్షను'ను గూర్చియు తీర్మానములు గావించిరి. జనసామాన్యములో పరపతి సంఘ సిద్ధాంతములను వ్యాపింప జేయవలెనని మొదటి తీర్మానము కోరెను.

'సభ్యులు ప్రతిగ్రామమునందు పనిచేతనములను 'ప్రజల కన్వెన్షను'ల నేర్పరుపవలెను. వీని నాధారము చేసికొని జిల్లా, రాష్ట్రీయ కన్వెన్షనులను, ఉత్తరోత్తర నేషనల్ కన్వెన్షనును యేర్పరుపవలెను ప్రజాప్రతినిధి ప్రభుత్వ సూత్రముల ననుసరించి భారతరాజ్యాంగ విధానమును నిర్మించు ప్రజాప్రతినిధి పరిషత్తును ఈ నేషనల్ కన్వెన్షను ఎన్నుకొనవలెను' అని సభవారు రెండవ తీర్మానముద్వారా కోరిరి.

శ్రీ వి. వి. గిరిగారు

తిరుపతి, మే 7:

పెరోలుపైనున్న, మదరాసు మాజీ మంత్రి శ్రీ వి. వి. గిరిగారు మొన్నటిదినం తిరుపతికి వచ్చిరి.

బొంబయి ధరలు

బొంబయి, మేనెల 9:—

జరిలా ప్రత్తి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మే	436-4	411-0
జూలై	449-12	434-8
సెప్టెంబరు	442-8	447-8
మెడ హాడరు	139-8	139-8
" వెటిల్మెంటుబిడువాడా	137-8	137-8
బంగారు హాడరు	75 8	75 9
" వెటిల్మెంటుబిడువాడా	75-8	75 9
పవరను	51-12	51-12

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మేనెల 8:—

న్యూయార్కు ప్రత్తి: మే 21.14/21.14 జూలై 20.61/20 61: అక్టోబరు 20.00 20 00 డిసెంబరు 19.75/19-75 జనవరి 19 67/19 67 మార్చి 19 52 / 19-52 మిడ్లింగ్ హాడరు 21-55

జూలై	(గరిష్టధర)	20-63
	(కనిష్టధర)	19 57

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		20 58
నిన్న	"	20 60
నేటి ముగింపు వెల		20 61
నిన్న	"	20 58

ట్రాన్సువాల్ భా. నాయకుని మరణం

జోహన్‌స్‌బర్గ్, మే 8:

11 సంవత్సరములు ట్రాన్సువాల్ ఇండియన్ కాంగ్రెసు కార్యదర్శిగా నుండిన సులిమాన్ మహమ్మద్ నానాగారు మరణించిరి. అనేక పెట్రోలుకమీషనుల చెరుపుట, బ్రూమ్, మస్జిదుకమీషనల చెరుపుటను నానాగారు దక్షిణాఫ్రికాయందలి అన్ని తెగల భారతీయుల యభిప్రాయమును ప్రకటించియుండిరి. భారతీయుల విద్యావిషయక, సాంఘిక రాజకీయాభివృద్ధికి సంబంధించిన అన్నివిషయములందును నానాగారు చాల శ్రద్ధగైకొనుచుండిరి.

యుద్ధఖైదీల ఆదరణ

టోకియో, మే 8:

యుద్ధఖైదీలు సివిలియనుల ఆదరణకు విషయమై అమెరికాదేశం జపాను అందజేసిన అభిక్షేపణకు జపాను ప్రభుత్వం ప్రత్యుత్తరం దెలిపిందని టోకియో ప్రచారశాఖ ఉద్యోగి సాడోయిరుచీగారు ప్రకటించినట్లు జపాను డోమే వార్తాసంఘం యీదినం వెల్లడించెను. జపానులోని ఖైదీలకు డిటెన్యూలకు అమెరికాదేశం పంపే వస్తుసామగ్రిని జపాను కొనిపోవుటకు జపాను ప్రభుత్వం అమెరికా కోరికనవసరించి బ్లాడివాస్టాకు వరకు ఒక జపాను నావను పంపుటకు అంగీకరించెనని కూడా వారు ప్రకటించారు.



Godrej గాడ్రెజ్‌కు కృతజ్ఞత

అగ్నికి దొంగలకు అలవికాకుండా గాడ్రెజ్ చాలా కాలమునుండి ప్రసిద్ధి చెందినది. వారి సంగ్రహమందున్న అనేక ప్రశంసాపత్రములకతోడుగా ఇప్పుడు అనేకమైన కృతజ్ఞతాపత్రములుకూడ చేరుచున్నవి. ఈమధ్య బొంబాయిలో జరిగిన మందుగుండుప్రేలుడు ప్రమాదం ఫలితంగా సంఘటిల్లిన మహాధ్వంసమయంలో గాడ్రెజ్ నీవులు చేసిన అపారమైన సేవలు కొన్ని ఈక్రింద విశదీకరింపబడినవి. గోడలుకాలది అంతులేని అగ్నిజ్వాలలకు ఆహుతి అయి, తెగలబడి కూలిన గృహములతోపాటు కూల్చబడిన గృహములమధ్య చిక్కుపడి, అగ్నిని చల్లార్చు ఇంజనుల సహాయం సరిగాలేక ఇటువంటి భూతీతమైన అకస్మాత్వపత్తులలో ఈ ఇనుపపెట్టెలు తమయందున్న అమూల్యములను ఈవిధముగా సంరక్షించగలవని ఏ ఇనుపపెట్టెల నిర్మాతకూడా అనుకొనివుండెడు.

ముఖ్యమైనపత్రములు, ఇతర అమూల్యములు భద్రము చేయటానికి నమ్మకమైన సంరక్షణసామగ్రి అత్యావశ్యకం. గవర్నమెంట్లు, బ్యాంకులు, వ్యాపారసంస్థలు, భారతదేశమునందున్న జనబాహుళ్యము "గాడ్రెజ్"నే కోరుతారు. ఎందుకంటె అంతకన్న వుత్తమమైన సామగ్రి లభించదని వారికి తెలుసు.

ప్రధాన పూకేడా చాల్సుబుండ్
(జి. ఐ. పి. రైల్వే)
బొంబాయి, 24-4-1944.

మెస్సర్స్ గాడ్రెజ్ & బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.

మహాశయా,

దాదాపు 35 సంవత్సరములక్రిందట మీచేత చయాపు చేయబడిన ఇనుపపెట్టె దానాబండరులోనున్న పూకేడీలో వుపయోగమునందున్నది. ఇటీవల ఓడరేవుయందు రగిలిన మందుగుండుప్రమాదము ఫలితంగా జరిగిన భయంకర అగ్నివిపత్తు ఆ ఇనుపపెట్టె గురించైనది. ముప్పదిన్నర నూనెగింజలు, తగిలబడిన ఇట్లు దానిక్షీణభూతి అది చిక్కుపడిపోయినది. 9 రోజులు అది ఆలాగే అమంటలో వుండిపోయినది. మా పుస్తకములు, విలువపత్రములు ఆందుండినవి. అవి ఏవీ మాకు తిరిగి లభించవని నిరాశచేసికొనివుంటిమి. కాని ఈరోజున దానిని మీ కర్మాగారమువద్దకు తెచ్చి తెరవగా ఆ కాగితములన్నీ చెక్కుచెదరక లభించినవి.

ఇటువంటి సంరక్షణ నియ్యగల ఇనుపపెట్టెలను తయారుచేయు మీరు ఎంత ప్రశంసకైనా తగుదురు. మీ కంపెనీకి దినదినాభివృద్ధి కలుగుగాక.

ఇట్లు మీ శ్రేయోభిలాషి,
(సం.) ప్రధాన్ పూకేడా.

బొంబాయి, 22 ఏప్రిల్ 1944.

మెస్సర్స్ గాడ్రెజ్ & బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్,
లాల్‌బాగ్, పరేల్, బొంబాయి

మహాశయా,

మెస్సర్స్ గాడ్రెజ్ & బాయిస్ ఇనుపపెట్టెలు 14 వ తేదీన జరిగిన భయంకర అగ్నివిపత్తులో నిజముగా పరీక్షించబడి సంరక్షణ నియ్యగలిగినవని మేము దృఢపరచుచున్నాము. మావద్దనున్న 1909 సంవత్సరపు 'మీ' గాడ్రెజ్ సేఫు 237/87 నార్సినాదాదీయందున్న మా ఆఫీసులో అగ్నిలో చిక్కుపడినది. దానియందు అవరణలు, సర్కారు కాగితములు, పేర్లకానియములు, ఎరెన్సీనోట్లు మొదలగు అమూల్యములు వుండినవి. ఏడురోజులతరువాత అది గాడ్రెజ్ కార్ఖానావద్ద తెరవబడినప్పుడు ఆ అమూల్యములన్నియు చెక్కుచెదరకుండావుండుట చూచి మేము అమితాశ్చర్యంచెందితిమి.

ఈసందర్భంలో మెస్సర్సు గాడ్రెజ్ & కంపెనీవారు చూపిన సహాయావరణములపట్ల మీ మెంటయు కృతజ్ఞులము.

మీ శ్రేయోభిలాషి,
హార్జీ చెలాభాయికిగాను
(సం.) రాజ్‌జీ చెల్లాభాయి,
వైస్‌ప్రెసిడెంటు, వైస్‌మర్చంట్సు ఎసోసియేషన్, బొంబాయి.

మెస్సర్స్ గాడ్రెజ్ & బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్,
లాల్‌బాగ్, పరేల్,
బొంబాయి.

మహాశయా,

అనేక సంవత్సరాలక్రిందట మీవద్ద కొన్న 30 అంగుళాల గాడ్రెజ్ సేఫు ఈమధ్య జరిగిన ప్రేలుడు ప్రమాదమునందు నిరపాయముగా వుండగలిగినదని దెలుపుటకు మా కెంతయు సంతోషముగా నున్నది. విచేయమునందు చయారయిన వేళల ఇనుపపెట్టెయందున్న పత్రములు పూర్తిగా భస్మీపటలం అయినప్పటికీ మీ ఇనుపపెట్టెలోనున్న అవరణములు, ఎరెన్సీద్రవ్యము ఆ అగ్నివిపత్తునుంచే సురక్షితముగా వుండినవి.

మీకు కృతజ్ఞత తగినరీతిగా చూపకపోయినప్పటికీ మా కృతజ్ఞతాచిహ్నముగా అలాంటి ఇనుపపెట్టెను మరొకదానిని పంపకోరుచున్నాము.

మీ శ్రేయోభిలాషి,
(సం.) ఖి-బి మూల్‌జి,
సోల్ ప్రొప్రయిటరు,
ప్రేమజి పురుషోత్తమ్ & సంస్థ,
కార్ఖానా బందరు,
బరన్‌మార్కెటు, బొంబాయి.

గాడ్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.
ఆఫీసులు, ఏజన్సీలు భారతదేశమునందు అంతటా గలవు.
మద్రాస్ : 164, బ్రాడ్వే; హైదరాబాద్ (డక్కన్) : 239, అబిడ్స్ రోడ్.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమందలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇంగుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

చరకాశ్రమం

92, సట్టంబజారు, :: గుంటూరు
నమ్మదగిన గుణవంతమైన నమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును.
* అన్నిచోట్ల ఏజంట్లు కావలయును. *

సౌత్ ఇండియా

కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లి॥

పో. బా. నెం. 182, మదరాసు.

ప్రెసిడెంట్—శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజు.

కో-ఆపరేటివు పాలిసీలవలన ప్రయోజనములు.

మీరు కొద్ది ప్రీమియము చెల్లించుచున్న యెడల, తృప్తికరమైన క్షేమరక్షణ, మంచి సేవ, నిష్ఠమైన హామీ చేకూరగలవు

పాలిసీలు రు 100/- మొదలు రు 10,000/-ల వరకు యివ్వబడును కావున అవి పేదలకు, మధ్యతరగతివారికి గూడ అందుబాటులో నున్నవి

మరువారికి సంతోషాత్మకముగ వివరములు తెలుపబడును.

మలేరిడాల్

MALARIDOL
TRADE MARK
CURE AND PREVENTIVE
CHRONIC AND OCCASIONAL
MALARIA
JAMBU & CO.
MADRAS

ఇది మలేరియా జ్వరము, రిలాప్సు, నివారణకు చక్కటిమందు.
జాంబులింగమ్ కో
మదరాసు.

తివారీ

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Chamtu Chetty Steet, G.T., Madras.